15-6-57

సంపుటము 11, సంచిక 157

Regd H 45 Estd 1925

గోలకొండ పత్రిక

హైదరాబాదు, శనివారం 15-6-1957

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు

నయా పైసలు

100607

గొప్ప వేలం

ఆదివారము (16-6-57) ఉ॥ 10-0 గంటలకు హైదర్‌గూడ వద్ద వ్యవసాయశాఖ ఆఫీసు ఎదురుగా ఒక బంగళా, నెం 8-5-828 నుండి 828 గల మూడు మట్టీలు వేలం వేయబడును మరియు హైదర్‌గూడ వద్ద (కింగ్ కోఠిరోడ్ ఎదుట) నె 8-5-804 గల మరియొక బంగళా వేలం, బంగళాలలో అన్ని సౌకర్యములు కలిగి యున్నవి

గ్రేట్ ఆంధ్ర ఆక్షనీర్స్
ఆస్తానా, నాంపల్లి, ఫోన్ నెం 5472

కేరళ న్యాయమంత్రిచే లక్ష వెలువచేసే భూవసతి అమ్మకం

ప్రస్తుతఅసెంబ్లీ సెషన్‌లోనే భూసంస్కరణబిల్లు ప్రతిపాదనదృష్ట్యా

వరంగల్ పురపాలక సంఘ సమావేశంలో వాకౌట్

శ్రీ హయగ్రీవాచారి రాజీనామాకు కౌన్సిల్ అంగీకారం

(స్వకీయ విలేఖరి)

వరంగల్, జూన్ 14

వరంగల్లు పురపాలక సంఘ సమావేశము శ్రీ టి హయగ్రీవాచారిగారి అధ్యక్షతన హన్మకొండ టౌన్‌హాలు- 12 వ తేదీన జరిగినది. 32 మందిసభ్యులకు 28 గురు హాజరైనారు

మొదట టంగుటూరి ప్రకాశంగారి మరణంపట్ల సామభూతిని తెలుపుతూ తీర్మానించారు తర్వాత మినిట్సు వ్రాయటంలో పురపాలక సంఘం గుమాస్తా తప్పులుగా వ్రాస్తున్నట్లు గత సమావేశంలో మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీఆర్లెల్లిబుచ్చయ్య అభ్యంతరం తెలుపుతూ మాట్లాడినారు అయినా గత సమావేశంలోని తన ప్రసంగాన్ని తిరిగి తన ఇష్టం వచ్చిన రీతిలో "అభ్యంతరకరంగా" మినిట్స్‌లో వ్రాసినందుకు అతనిపై చర్య ఎందుకు తీసుకొనరాదంటూ అధ్యక్షుని ప్రశ్నించినారు అధ్యక్షులు ఆ మాటలను మినిట్సులో నుండి తీసివేయవలయునంటే తీసివేయవచ్చునన్నారు దానిపై శ్రీబుచ్చయ్య తన అభ్యంతరమును ప్రకటిస్తూ సమావేశంనుండి వాకౌటు చేశారు శ్రీ మర్రి మోహన్‌సింగ్ కూడా వాకౌటు చేసినారు తిరిగి 15 నిమిషాల తర్వాత ఈ ఇద్దరు సమావేశానికి హాజరైనారు

మునిసిపల్ కార్మికులకు ప్రభుత్వం మంజూరు చేసిన 6 రూపాయలు అదనపు కరవుభత్యం గత రెండు నెలల నుండి ఇవ్వటం లేదని, మునిసిపల్ కార్మికులు సమావేశం హాలువద్దకు గుంపుగా వచ్చారు శ్రీ ఆచార్య తామీ విషయంలో చేతనైన సహాయం చేస్తానని వాగ్దానం చేసినారు

తర్వాత శ్రీ టి హయగ్రీవాచారిగారు, తన అధ్యక్షపదవికి రాజీనామా ఇవ్వవలసిన కారణములను వివరించారు

శ్రీ ఆచార్య సభ్యులందరికీ ధన్యవాదాలర్పిస్తూ పట్టణాభివృద్ధికై అందరు సభ్యులూకలసి కట్టుగావనిచేయాలని కోరినారు

శ్రీయుతులు కాళోజి రామేశ్వరరావు, మర్రి మోహన్‌సింగ్, (ప్రతిపక్షనాయకుడు), ఆర్లెల్లి బుచ్చయ్య, అడవాల సత్యనారాయణ గుడిమళ్ళశాలింగం, చెరుకు కాంతయ్య, (ఉపాధ్యక్షులు), కె లక్ష్మీనారాయణగార్లు, శ్రీ ఆచార్య సేవను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు తర్వాత శ్రీ ఆచార్యరాజీనామా సుకమిటీ ఆమోదించింది

వరంగల్‌లో ఇన్‌ఫ్లుయెంజా

13వ తేదినాడు ఇద్దరువరంగల్లులో ఇద్దరు కాజీపేటలో శీతజ్వరానికి గురి అయినట్లు స్థానిక ఆరోగ్య శాఖాధికారులు తెలిపినారు మొత్తం ఇప్పటికి పదు కేసులు కాజీపేట ప్రాంతంలో నాలుగు వరంగల్లు ప్రాంతంలోఉన్నట్లు తెలుస్తున్నది

ఈ వ్యాధికి వెంటనే చికిత్స చేయుటకు గాను, పురపాలక సంఘఆరోగ్య శాఖాధికారి, మరియు జిల్లా ఆరోగ్య శాఖాధికారులు తక్షణచర్యలు గైకొంటున్నారు ఒక 50 బెడ్లు గల ఆస్పత్రి 'బాల సముద్రం" హన్మకొండప్రాంతములో ఏర్పాటు చేయబడినది

శిశు హత్య

స్థానికంగా గల ఒక 40 సంవత్సరముల వితంతుస్త్రీ గతఆదివారంనాడు బిడ్డను కని తనగృహంలోనే ఒకగదిలో పూడ్చి పెట్టిన ఉదంతం వరంగల్లు పోలీసుల ద్వారా తెలియవచ్చింది

వరంగల్లు టౌన్‌పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ రంగారావు, మట్టెవాడసబ్-ఇన్స్పెక్టరు శ్రీసత్యనారాయణరావుగార్లు అపెషనల్ మున్సిఫ్ మెజిస్ట్రేటు శ్రీ నర్సింహారావుగారి సమక్షమున పూడ్చిపెట్టబడిన పిల్లను బయటికి తీసి పంచనామా జరిపినారు ఆ వితంతువును అరెస్టుచేసి దర్యాప్తు చేస్తున్నారు,

రెండు ఫార్మోజా విమానాల కూల్చివేత

నవచైనా విమాన విధ్వంసక ఫిరంగులచే

పెకింగ్, జూన్ 13

ఆగ్నేయ చైనాలో రెండు ఫార్మోజా జెట్ విమానాలను కమ్యూనిస్టు చైనా విమాన విధ్వంసక ఫిరంగులు నేల కూల్చాయని ఒక అమెరికన్ నౌకా విమానాన్ని వెడగొట్టిన వని నవ చైనా వార్తా సంస్థ తెలుపుచున్నది

యు ఎస్ విమాన వాహక నౌక హార్నెట్‌నుండి నాలుగు విమానాలు చైనా సముద్రంపై ఎగిరినవని నవ చైనా విమాన విధ్వంసక ఫిరంగులు ఒక యు ఎస్ విమానంపైకి ప్రేల్చగా అది దక్షిణంవైపు తప్పించుకొని పోయినదని తర్వాత ఈ ప్రాంతంపై నాలుగు నేవనలిస్టు చైనా జెట్ విమానాలు ఎగురగా అందు రెండు ఛానో దీవులకు దక్షిణంవైపు కూల్చబడినవని తెలుపబడుచున్నది

వృత్తి శిక్షణ రంగంలో సలహాలు

కొత్తఢిల్లీ, జూన్ 13

యువజనులకు, వయోజనులకు ఏయే వృత్తుల ద్వారా ఉపాధి కల్పించుకోవచ్చునో సలహాలిచ్చే 15 గురు ఆఫీసర్ల బృందానికి శిక్షణ తరగతులు పూర్తయ్యాయి. వీరు ఎనిమిది రాష్ట్రాలకు చెందినవారు 10వారాల పాటు జరిగిన ఈ శిక్షణ తరగతులను న్యూఢిల్లీలోని ఉపాధి కల్పనశాఖ డైరెక్టరు జనరలు కార్యాలయంవారు నిర్వహించారు ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు, లక్నో, హైదరాబాదు, పాట్నా, అంబాలాలలోని ఉపాధి కల్పన కార్యాలయాలలో ఇప్పుడు ఇందుకోసం ప్రత్యేక విభాగాలు నెలకొల్ప బడతాయి

మైసూర్ మంత్రుల రాక

బిదరు-గుల్బర్గాలకు ప్రయాణం

హైదరాబాదు, జూన్ 14

మైసూర్ ముఖ్యమంత్రి ఎస్. నిజలింగప్ప పరిశ్రమల మంత్రి మహ్మదు అలి మూసవి నేటి ఉదయం బెంగ్లూర్ నుండి ఇక్కడికి విమానంలో వచ్చారు వెంటనే పూర్వ హైదరాబాదు రాష్ట్ర కర్నాటక ప్రాంతాలగు బిదర్-గుల్బర్గాలకు వెళ్ళారు

ఏమిసబబనికాంగ్రెస్ సభ్యునిప్రశ్న

భూమి పంపకానికి అన్నిరాజకీయపార్టీల ప్రతినిధులతో కమిటీ వేస్తామని రెవెన్యూ మంత్రిణి వివరణ

త్రివేంద్రం, జూన్ 14

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వ న్యాయ శాఖామంత్రి శ్రీ వి ఆర్. కృష్ణ అయ్యర్ - ప్రస్తుత కేరళ అసెంబ్లీ సెషన్‌లోనే భూసంస్కరణలబిల్లు ప్రవేశపెట్టబడనుండగా - దాదాపు లక్షరూపాయల విలువగల తన భూ వసతిని యీరోగా అమ్మివేశారని తెలుస్తున్నది శ్రీ కృష్ణయ్యర్ భూవసతి అమ్మకాన్ని గూర్చి నేడు రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. కె విశ్వనాథన్ ప్రశ్నించారు,

ఈవేళ కేరళ శాసనసభలో చర్చల సందర్భంగా భూ సంస్కరణల వ్యవహారం ప్రశ్నకు వచ్చింది

సరసమైన కౌలు రేటును, భూమి గరిష్ఠ పరిమితులను నిర్ణయిస్తూ ప్రస్తుత అసెంబ్లీ సెషన్‌లోనే భూ సంస్కరణల బిల్లు ప్రవేశ పెట్టబడగలదని రాష్ట్ర రెవెన్యూ మంత్రిణి కె ఆర్ గౌరి ప్రకటించారు,

దీనిపై కాంగ్రెసు సభ్యుడు శ్రీ విశ్వనాథన్ అయితే భూ సంస్కరణల బిల్లు ప్రవేశ పెట్టబడే లోపునే మంత్రులు భూములు అమ్ముకొని చేతులు కడుగుకొనే పద్ధతిని అవలంబించడం మంచిదికాదని విమర్శించారు ఆయన రాష్ట్ర న్యాయమంత్రి శ్రీ కె ఆర్ కృష్ణయ్యర్ లక్ష రూపాయల విలువగల భూ వసతిని యిటీవలగా అమ్మివేసిన విషయాన్ని శాసనసభ దృష్టికి తెచ్చారు

శ్రీమతి కె ఆర్ గౌరి కేరళ భూ సంస్కరణల బిల్లు లక్ష్యాలను తెలుపుతూ ప్రభుత్వావసరాలకు మినహాయించి మిగిలిన భూమి అంతా భూములు లేనివారికి పంపబడుతుందని తెలిపారు ఈభూమి పంపకం కార్యత ఒక కమిటీపై ఉంటబడుతుంది ఇందులో అన్ని రాజకీయ పార్టీల వారూ, కిసాన్ సంస్థలవారూ సభ్యులుగా ఉంటారని ఆమె అన్నారు

(యు. పి ఐ)

అణుబాంబు పరీక్షలు

అపాలని యు ఎస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి

వాషింగ్‌టన్, జూన్ 13

దాదాపు 22 వందల శాస్త్రజ్ఞులగల అమెరికన్ సైంటిస్టుల ఫెడరేషన్ అణు ఆయుధ పరీక్షలఆపాలని యు ఎస్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసినది

ఈ సంఘం ఒక తీర్మానంలో దురాక్రమణను నిరోధించడానికి ఇప్పటి వరకు యు ఎస్ ప్రభుత్వం వద్ద చాలినన్ని అణు ఆయుధాలు ఉన్నాయని ఇంకా వీటి ఉత్పత్తి యు నైటెడ్ స్టేట్సు భద్రతకు ఆవశ్యకంలేదని తెల్పుకొన్నది

విజయవాడ పరిసరాలకు రైలుటిక్కెట్లు

ప్రజారోగ్య శాఖాధికారుల సర్టిఫికెట్ లేనిదే ఇవ్వరాదని రైల్వేకు రాష్ట్ర ప్రభుత్వం సూచన

హైదరాబాద్, జూన్ 14

రాష్ట్రంలో ప్రస్తుతం వ్యాప్తిలోవున్న శీతజ్వరం దృష్ట్యా విజయవాడలోనూ కృష్ణా గుంటూరు జిల్లాలలోని దాదాపు 20 యాత్రా స్థలాలలోను 1957 జూన్ 21 నుంచి జూలై 2 వరకు జరుగగల కృష్ణా పుష్కరాల దృష్ట్యానూ, బెజవాడకుగానీ లేదా బెజవాడకు చుట్టుప్రక్కల 50 మైళ్ళకు లోపుగాగల ప్రదేశాలకుగాని వెళ్లదలిచే యాత్రికులకు వారు కలరా నిరోధక టీకాలు, మశూచి నిరోధక టీకాలు వేయించుకున్నట్లు తెలుపుతూ ప్రజారోగ్య సిబ్బంది యిచ్చు సర్టిఫికెట్లను చూపించనిదే రైల్వే టిక్కెట్లను ఇవ్వవద్దని రైల్వే అధికారులను రాష్ట్ర ప్రభుత్వం కోరింది

కనుక పుష్కరాలకు వెళ్లదలిచే వారు కలరా నిరోధక టీకాలను మశూచినిరోధక టీకాలను వేయించుకోవలెను

మోటార్ లారీలకు టోల్‌టాక్సు బాధ

స్థానిక స్వపరిపాలనా మంత్రి వద్దకు రాయబారం

హైద్రాబాదు, జూన్ 14

ఆదిలాబాదు జిల్లాకు చెందిన మోటార్ లారీల యజమానుల ప్రతినిధులు నిన్న స్థానిక స్వపరిపాలనా మంత్రి కె. బ్రహ్మానందరెడ్డిని కలసి మునిసిపల్ కమిటీలు టోల్‌టాక్సును పెంచడంవల్ల క్లిష్టపరిస్థితి ఏర్పడినదని సామానులను ఒక చోటునుండి మరో చోటుకు చేర్చడం అనే వ్యాపారంలో అవరోధం ఏర్పడటం అనవసరమైన ఆలస్యం జరుగుచున్నదని నివేదించుకొన్నారు రోడ్లు అనేవి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అజమాయిషీలో ఉండేవైనా మునిసిపాలిటీలు నాని అభివృద్ధికి పన్ను తోడ్పడేది లేకపోయినా ఈటోల్‌టాక్సును పెంచి ఎక్కువ ఆదాయాన్ని సేకరించ బూనుకొనడం సమంజసంకాదని వీరు వాదించారు ప్రభుత్వం మోటార్ లారీలకు టోల్‌టాక్సు లేకుండా చేయాలని కోరారు

స్థానిక స్వపరిపాలనా మంత్రి వీరు తెలిపిన విషయాన్ని సావధానపూర్వకంగానినితిరిగి ఈనెల 19 వ తేదినవారిని తమనుకలువవలసినదిగా తెప్పారు

వేర్ హౌసింగ్‌బోర్డ్ కృషి

వివిధ ఫ్యాక్టరీల్లో వాటాలు; వ్యవసాయ కార్యక్రమాలకై 2కోట్లపైగా సహాయం

హైద్రాబాద్, జూన్ 14

కొద్ది కాలమే అయినప్పటికి స్థాపించి, జాతీయ సహకారాభివృద్ధి మరియు వేర్‌హౌసింగ్ బోర్డువారు వ్యవసాయ కార్యక్రమాల కోసం దాదాపు రు 20485078 లు సబ్సిడీలుగా, ఋణాలుగా మంజూరు చేశారు

తర్వాత బోర్డు తరపున 9 పంచదార ఫ్యాక్టరీల వాటా మూల ధనానికై రు 910000ల వరకు ఋణాలు ఇవ్వబడ్డాయి

అస్సాంలోని ఒక సహకార పంచదార ఫ్యాక్టరీలో వేర్‌హౌస్ బోర్డు 8 లక్షల విలువగల వాటాలను కొన్నది బొంబాయి రాష్ట్రంలో ఇటువంటి మూడు ఫ్యాక్టరీలకు సంబంధించి 29 లక్షలు, పంజాబులో మూడు ఫ్యాక్టరీలకు చెంది 32 10 లక్షలు, మద్రాసు రాష్ట్రంలో రెండు ఫ్యాక్టరీల్లో 15లక్షల వరకు వాటాలు తీసుకొనబడ్డాయి కూడా

(యు పి ఐ)

భగవదర్పితమైన నిష్కామ కర్మవల్ల శాంతిపరిపోషణసాధ్యం

గీతామండప వేదికనుండి ప్రముఖుల ప్రవచనాలు

(మా విలేఖరి)

వరంగల్, జూన్ 14

"సేవాధర్మాన్నీ సచ్ఛీలాన్నీ ప్రసాదించే ధర్మాగ్రంథం భవద్గీత మాలిన్య మంతా సమసి ఉత్తమ శీలంతో ఉదాత్త భావాలతో మానవుడు ఉత్తమ పురుషుడగుటకు గీత తోడ్పడుతుంది గీతా పఠనంచతుర్విధ పురుషార్థ సాధన హేతువు ఎంత విచార సముద్రంలో మునిగినా దరిజేర్చి గీత ధర్మ నిరతిని కల్గించ గలదు, ఈ అణ్వస్త్ర కాలంలో ప్రపంచానికి శాంతి సందేశ మివ్వగలదు అని రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గీతా సప్తాహోత్సవ సభకు నేడు అధ్యక్షత వహిస్తూ పేర్కొన్నారు,

శ్రీయుతులు వై నరసయ్య, నారాయణ, ఎం నరసయ్య రంగయ్య, బెల్లె ముకుందం ప్రభృతులు స్పీకర్ శ్రీ కాళేశ్వరరావుకు స్వాగత మిచ్చారు

శ్రీ కాళేశ్వరరావు తమ ప్రసంగంలో అహింసను ప్రచారానికి తెస్తూ కర్మ కాండను ప్రోత్సహించినవి మన పురాణ గ్రంథాలన్నీని, మన ఆచార వ్యవహారాలకు ఆ గ్రంథాలే ఆధారం, సర్వధర్మాన్ పరిత్యజ్య అనే శ్లోకం గమనించండి, అహమికను నాశనం చేసుకొని కర్మను భగవదర్పితం చేసినప్పుడు యుద్ధాలపట్ల రాజ్యాలపట్ల మానవునికి కోర్కెలు కలుగవు అని వివరించారు

డా॥ రంగాచారి ప్రసంగిస్తూ అర్జున విషాద యోగంలో కృష్ణుని సూక్తులను వివరించారు లోక సంగ్రహార్థం కర్మ చేయాలని భగవానుడు ఉద్బోధించాడు అన్నిటికన్న కర్మ సన్యాస యోగమే ముఖ్యమైనది కాని కర్మయోగంలో ఉన్న లోకావన శీలతను భగవద్రామానుజులుకూడా బలపరిచారు భక్తి ఎన్నో జన్మలకుగాని లభ్యంకాదు ఏదీచేతకానప్పుడు సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణంవ్రజ అన్నాడు భగవానుడు ప్రతికర్మను నిస్వార్థంగా పవిత్రంగా భగవదర్పితం చేయాలి అలా చేసినప్పుడు శాంతి కాపాడ బడుతుందని డా॥ రంగాచారి ఉపన్యసించారు

నేటి సభలో శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి కూడా ప్రసంగించారు శ్రీనివాసశాస్త్రి, రామచంద్రశాస్త్రిగార్ల శాస్త్రీయ సంగీత కచేరి జరిగింది

నిన్నటిసభకు శ్రీ అరావముదు అయ్యంగార్ అధ్యక్షత వహించారు పురాణగ్రంథాలు నీతికి సత్ప్రవర్తనకు ఆధారాలంటూ ఆయన రామాయణాన్ని వివరించారు ఇక భగవద్గీత ధర్మనిరతిని, భారతీయుల శాంతి సందేశాన్ని ప్రపంచానికి చాటగలదు సంస్కృతిని ప్రతిబింబించుకొన్న గ్రంథమిది అందుకే యుగాలు మారినా కాలాలు మారినా అది శిరోధార్యం అని అరావముదు అయ్యంగార్ అన్నారు

శ్రీమాన్ ఆర్ సి నరసింహాచార్య ప్రసంగిస్తూ మానవత్వ ధ్యేయ నిరూపణకే కృష్ణావతారం ఉద్దిష్టమైందని అన్నారు శ్రీ కాళోజీ రామేశ్వరరావు మానసికదౌర్బల్యానికి హేతువు కాగల శారీరక దౌర్బల్యాన్ని కూడా గీతాపఠనంతొలగద్రోయగలదన్నారు, స్వరాజ్యం నా జన్మహక్కుఅని గర్జించ గలిగిన తిలకు, మహాత్ముడు కాగలిగిన గాంధీ భగవద్గీతను పఠించి తరించిన వారేనని మానవజీవిత రహస్యాలు గీతలో నిబిడీకృతమై ఉన్నాయి నీ ఆయన వివరించారు

ఖానాపూర్ ఎన్.ఇ.ఎస్. బ్లాకుకుప్రారంభోత్సవం

మంత్రి శ్రీ జె వి నరసింగరావు తదితరులు [illegible]

హైద్రాబాద్, జూన్ [illegible] రాష్ట్రశాసన సభ సభ్యులు శ్రీ [illegible] నరసింగరావు [illegible] ఎన్ ఇ ఎస్ బ్లాకుకు ప్రారంభోత్సవం చేశారు ఖానాపూర్ [illegible] గ్రామాలనుండి వేలాది ప్రజలు యీ ఉత్సవంలో పాల్గొన్నారు

తరువాత మంత్రి శ్రీ నరసింగరావు, కలెక్టరు, ఇతర అధికారులు, అనధికార ప్రముఖులు గ్రామస్థులతో కలిసి శ్రమదానం కావించారు

ఖానాపూర్ నుండి బండుకుర్తికి ఒక అప్రోచ్ రోడ్‌నుకూడా నిన్న మంత్రి ప్రారంభించారు

నిన్న సాయంత్రానికి శ్రీ జె వి నరసింగరావు కడం చేరుకొని కడం ప్రాజెక్టు పనిని గురించి అధికారులతో చర్చించారు పిమ్మట ఆయన మానేపేట అప్రోచ్ రోడ్‌కు ప్రారంభోత్సవం జరిపారు స్థానిక కాంగ్రెసు వాదులను కూడా కలుసుకొని రాత్రికి ఆయన హైద్రాబాద్ వచ్చారు

లాహోరులో కాలువ నీటి [illegible]

[illegible] పరిష్కృతంగా ఉన్న కాలువ నీటి తగాదా పరిష్కారానికై ఉద్దేశించబడిన ప్రపంచ బ్యాంకు ఉపాధ్యక్షుడు ఇల్లిఫ్‌తో పాకిస్థాన్ చర్చలు నేటితో ముగిశాయి

ఇల్లిఫ్ రేపు బయలుదేరి ఢిల్లీ వెళ్తున్నాడు అక్కడ భారత ప్రభుత్వంతో చర్చలు జరిపిన తర్వాత అవసరమనుకుంటే మళ్ళీ పాకిస్థాన్ నాయకులతో చర్చలను కరాచీలో కొనసాగించ వచ్చునని తెలుస్తున్నది,

పాకిస్థాన్ ప్రధాని సుహ్రావర్దీ ఢాకా వెళ్ళినందున రెండోదినంనుండి చర్చలకు పాకిస్థాన్ తరపున నాయకత్వం వహించిన ఆర్థిక మంత్రి అంజదలీ, చర్చల్లో మొదటినుండీ పాల్గొన్న వ పాకిస్థాన్ గవర్నర్ ముస్తాక్ అహ్మద్ గుర్మానీలు నేడు కరాచీకి బయలు దేరారు

శ్రీ పాయ్‌కి మాతృవియోగం

హైదరాబాదు, జూన్ 14

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం వి పాయ్ యీవేళ బెంగుళూరుకు వెళ్ళారు ఆయనతల్లి గత మంగళవారం వారు మృతిచెందారు శ్రీ పాయ్ తిరిగి 2 వ తేదీన వస్తారు

పాలం విమానాశ్రయంలో ప్రధాని నెహ్రూకు ఘనమైన వీడ్కోలు

4 వారాలపాటు పశ్చిమాసియా-ఐరోపాదేశాల పర్యటనకు ప్రయాణం

కొత్తఢిల్లీ, జూన్ 14

నాలుగు వారాలపాటు పశ్చిమాసియా - ఐరోపాదేశాల పర్యటనకై సిరియా రాజధాని డెమాస్కస్‌కు బయలు దేరిన ప్రధానినెహ్రూకు నేటి ఉదయం పాలం విమానాశ్రయంలో ఘనమైన వీడ్కోలు ఇవ్వబడినది

సుఖ ప్రదంగా ప్రయాణంచేసిరావలసినదిగా తమ శుభాకాంక్షల తెలుపుటకు భారతాధ్యక్షులు డా॥ రాజేంద్ర ప్రసాదు గూడా విమానాశ్రయానికి వచ్చారు ఐ ఎ, ఎఫ్ విమానాన్ని ఎక్కేముందుగా పార్లమెంటుసభ్యుడు దావూద్ అలీమిర్జా ఇమామ్ జమీ అను కంకణాన్ని ప్రధానికేతికి కట్టినారు ఇట్టిది ప్రయాణంచేసేప్పుడు మిత్రులు శ్రేయోభిలాషులచే భగవద్దయను కోరుతూ కట్టబడుతుంది విమానం బయలుదేరడానికి 40 నిముషాలముందు ప్రధాని విమానాశ్రయానికి వచ్చారు ఉత్సాహంగా కాన్పించారు మిత్రులు తదితరులతో కరచాలనం చేసి ఆప్యాయంగా గడిపారు

ఇథోపియా చక్రవర్తి హెయిలీ సలాసీ ఢిల్లీ జంతు ప్రదర్శనశాలకు బహూకరించిన రెండు సింహపు పిల్లల గూర్చి ప్రధాని విమానాశ్రయానికి వచ్చిన దౌత్య ప్రతినిధులతో ఆ పామాషీగా ముచ్చటించారు తాము అసింహపు పిల్లలచూడటానికి ముందుగావచ్చినట్లు తెలిపారు కాని ఆ సింహపు పిల్లలను తీసుకొని వస్తున్నవిమానం ఇంకా చేరలేదు, ఆసమయంలో అక్కడ కాన్పించిన కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి అజిత్ ప్రసాద్ జైన్‌ను వీరు ఢిల్లీ జంతుప్రదర్శనశాలకు ఇచ్చార్టా, నెహ్రూ సింహపు పిల్లలు ఏవీఅని ప్రశ్నించారు? జైన్ నవ్వుతూ విమానం ఆలస్యమైననేనేమి చేయగలను అని అన్నారు ప్రధాని విమానం 7 గంటలకు బొంబాయికి బయలుదేరినది అక్కడినుండి డెమాస్కస్‌కు సిరియా అధ్యక్షులుకు వాటిని కలువడానికి వెళ్ళగలరు

ప్రధాని నెహ్రూను సాగనంపడానికి విమానాశ్రయానికి వచ్చినవారిలో ఉపాధ్యక్షులు డాక్టర్ రాధాకృష్ణన్ హోంమంత్రి పండిత్‌పంత్ రక్షణ మంత్రి కృష్ణమేనన్ ఆర్థికమంత్రి టి టి కృష్ణమాచారి, ఆహార మంత్రి అజిత్‌ప్రసాద్ జైన్, పనులమంత్రి కె సి రెడ్డి, కమ్యూనికేషన్స్ మంత్రి లాల్ బహద్దర్ శాస్త్రి, ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిమంత్రి ఎస్ కె. పాటిల్ ఉపమంత్రులు, కాంగ్రెస్ అధ్యక్షులు దేబర్ దౌత్యవర్గాల ప్రతినిధులు ఎంపీలు కలరు

జూన్ 26 న లండన్‌లో ప్రారంభమయ్యే కామన్‌వెల్త్ ప్రధానులసమావేశంలో భారత ప్రధాని పాల్గొంటారు నాల్గుస్కాండినేవియా దేశాలను నెదర్లాండ్స్‌ను దర్శిస్తారు ఇరువది నిముషాల తర్వాత పండిత్‌పంత్ మరోవిమానంలో సైనిటాల్‌కు వెళ్ళారు కమ్యూనికేషన్స్ మంత్రి లాల్ బహద్దర్ శాస్త్రి మరో విమానములో రాయపూర్ విశాఖపట్టణములకై బయలుదేరారు,

నిజామాబాద్, బోధన్‌లలో కలరా

నిజామాబాద్, జూన్ 4

నిజామాబాదు, బోధన్‌లలో కలరావ్యాధి అంటువ్యాధిగా వ్యాపిస్తున్నది బోధన్‌లో 140 మందికి యీ వ్యాధిసోకి జూన్10వ తేదీ నుండి యిప్పటికి37గురుమరణించారునిజామాబాదులో18గురికిసోకగాఒకరుమరణించిరి.

నందావిజ్ఞప్తికి పత్రికల అధిపతుల విముఖత

సమాలోచనలకు ఉభయ ప్రతినిధుల కమిటీ నియామకం అనవసరమని లేఖ

న్యూఢిల్లీ, జూన్ 14

హార్డ్‌పత్రికల యజమానుల ప్రతినిధులు, వర్కింగ్ జర్నలిస్టుల ప్రతినిధులతో కూడిన ఒక కమిటీని నియమించి వేజ్‌బోర్డు సిఫార్సుల అమలుపట్ల అంగీకారాన్ని సాధించాలని నిన్నటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి అటువంటి కమిటీ ఏర్పాటుకు చేసే ప్రయత్నాలు విరమించవలసిందిగా ఇండియన్ ఇండస్ట్రియల్ న్యూస్ పేపర్స్ సొసైటీ తాత్కాలిక కార్యదర్శులు శ్రీ ఉపేంద్ర ఆచార్య నేడుప్రభుత్వానికి ఒక లేఖ వ్రాశారు

పరస్పర సమన్వయలవర్గములాంటి కమిటీ ఏర్పడినందువల్లపని ప్రయోజనం ఉండదనికూడా ఆలేఖలో ప్రస్తావించబడింది "ప్రభుత్వం ముంబయి పత్రికలయజమానుల కష్టనష్టాలను వెల్లడించాలని బొంబాయిలో మా కార్యవర్గం కానిచిన తీర్మానాన్ని అనుసరించి మా ప్రతినిధులు నిన్నటి సమావేశంలో పాల్గొన్నారు అంతే కాక వర్కింగ్ జర్నలిస్టుల చట్టం చెల్లుబడిని గురించి ఆలోచించి తగిన చర్యలు తీసుకొనేందుకు ఒక న్యాయ వ్యవహారాల ఉపసంఘం ఏర్పాటు కావాలని కూడా మా కార్యవర్గం నిశ్చయించింది నిన్నటి సమావేశంలో ఉభయవర్గాల ప్రతినిధులకమిటీ ఏర్పాటుకు - మా సంప్రదింపుల ఫలితం తేలకముందే ఎవరైనా యజమానులు కోర్టుల కెక్కుతారే మో అవిజరుగకుండాచూడాలనేఉద్దేశంతో అంగీకరించడం జరిగింది కాగా తరాత ఒక కేసు అప్పుడే సుప్రీంకోర్టులో దాఖలైన విషయం తెలిసింది ఆ కేసుతో ఐ ఇ ఎన్ ఎస్‌కు సంబంధం లేదనే వీలులేదు" అని ప్రభుత్వానికి వ్రాసిన లేఖలో ఉంది



నూ యొక్క సమస్త ఆయుర్వేద ఔషధములు పేటెంటు మందులు, గ్రంథములు- సికింద్రాబాదు జనరల్ బజార్ యందుగల నూ బ్రాంచిలో లభింపగలవు

నైజాము రాష్ట్రమందు ఏజన్సీలను కోరువారు మాకు వ్రాసినచో తగుసౌకర్యములతో అట్టి ఏర్పాట్లు చేయగలము.

DIAL 5505
HANAGRAPH
FOR GOOD PHOTOGRAPHS

పడిసె జ్వరానికి చికిత్స

రెడ్లవాడ, జూన్ 14

రెడ్లవాడ గ్రామంనుండి శ్రీ నరసింహారావుగారిలా తెల్పుచున్నారు

యిప్పుడు మనస్టేటులో వ్యాపించియున్న ఇన్ఫ్లుయెంజా వ్యాధి అటువంటిదే 1917-18 ఆ ప్రాంతంలో కూడా యింతకన్న యెక్కువ ప్రబలంగా వచ్చియుండెను అప్పుడు మా గ్రామంలో ఒక చిట్కావాడి అంతా లాభపడినారు. చుట్టుపట్టు పూళ్ళవాండ్లుకూడా అదవాడిరి ప్రస్తుతం ఖమ్మంనుండి వారం రోజుల క్రింద వచ్చిన వామనునికి మరు[illegible] సర్ది, దగ్గు, జ్వరం వచ్చి రా[illegible] కలుగగానే యిచే చిట్కావల్ల [illegible] రోజునుండి జ్వరం తక్కువ[illegible] యిప్పుడు పూర్తి ఆరోగ్యం కల్గినది

[illegible] 1 తులము దీనిని 1 శేరు [illegible] పావుశేరు కషాయం దగ్గే [illegible] కొని అట్టి కషాయాన్ని రెండు సంవత్సరాలలోపు పిల్లవాని ఒక [illegible] వాకి ఆ పైన పన్నెండు సంవత్సరాలవరకు రెండుతంచాలు 12 నుండి పై వారికి మూడు తంచాలు యిట్లా రోజు ప్రతి మూడుగంటలకు ఒకసారి చొప్పున రోజు 5 సార్లకు తక్కువ కాకుండా వాడినవ్యాధి తగ్గగలదు

'కల్తీ సిమెంటు'

ప్రజల కొక హెచ్చరిక

నికింద్రాబాదు, జూన్ 13

శ్రీ బి. ఆర్. లక్ష్మణ్యయ్య, ఎ కిసి నట్టిపైదు వ్యాపారి, (సికింద్రాబాద్) ఇలా వ్రాస్తున్నారు:

"సిమెంటు ఫ్యాక్టరీనుండి స్టాకిస్టుల వద్దకు వస్తుంది బ్లాకు మార్కెటు వ్యాపారస్తులు కూడా విచ్చలవిడి విధంగా కొన్ని సంచులు సాధించుతారు. అందు సుమారు సగంపుట్టిని-బూడిదను మెత్తగా జల్లించి కలిపి ఒక సంచికి రెండు సంచులు చేస్తారు. దానిని అసలుధర కంటె 0-4 0 తక్కువగా అమ్మి ప్రజలను వచ్చి మోసం చేస్తున్నారు.

కట్లుకూడా మిషనుకట్లో - చేతి కట్లతోగురించి మిషను కట్టుగా ఉంటేనే ఖరీదనలు నందియని భావించండి. సిమెంటు నమూనాకు తడిపి చూడండి. ఎంతజిగురుగాఉంటుందో తెలుస్తుంది

అసలు సిమెంటుధరసంచి 5 11-6 సెంట్రల్ ఎక్సైజుడ్యూటి 1-0-0 సేల్సుటాక్సు 0-1 3, మొత్తం 6 12 0 బిజిటోకొగాని, చిల్లరగా గాని అమ్మాలికొని ఇంతకంటె తక్కువ ధరలో అమ్ముకున్నారంటే అందు మోసం ఉందని తోహించవచ్చు

సిమెంటు (ఎ-సి-సి) కంపెనీకూడా కల్తీ సిమెంటు కొనకూడదని, తమ పాక్కుగల సంచిని తమవద్దనుండి అధికారం పొందిన స్టాకిస్టుల వద్దన [illegible] పెంచ్చరించియున్నారు

సుంకాల పునర్వ్యవస్థీకరణ సంఘం

ప్రశ్నావళి విడుల

కొత్తఢిల్లీ, జూన్ 13

భారత ప్రభుత్వం నియమించిన సుంకాల పునర్వ్యవస్థీకరణ సంఘం సుంకాల వ్యవస్థకు సంబంధించిన విషయాలను గురించి జనాభిప్రాయాన్ని తెలుసుకు ందుకుగానుఒక ప్రశ్నావళి విడుదల చేసింది యీ ప్రశ్నావళి ప్రతులు దేశంలోని వాణిజ్య సంఘాలకు వ్యాపార సంఘాలకు, వాణిజ్య వ్యవస్థలకు అందజేయబడ్డాయి

—యీ విషయమై తమ అభిప్రాయాలను తెలియజేయదలచుకున్న వారు క్రింది చిరునామాకు వ్రాసి ప్రశ్నావళి ప్రతులను తెప్పించుకుని జవాబులు పంపుమని కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ (ఆదాయ శాఖ) నేడు ఒక పత్రికా ప్రకటన జారీచేసింది.

'సుంకాల పునర్వ్యవస్థీకరణ సంఘ కార్యదర్శి, సెంట్రల్ రెవిన్యూ బిల్డింగ్, మథురా రోడ్డు, న్యూఢిల్లీ.'

17 జూన్ 1957 ఉదయం 11 గంటలకు 'లలితాశ్రమము లలితాపురము' వాల్తేరు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు దక్షిణామూర్తి పరమహంస పరివ్రాజకాచార్య మహారాజ లలితాపీఠం ప్రథమ ఆరాధాన జరుగగలదు-

హేవళంబి సం॥ జ్యేష్ఠ బ॥ తదియ
సా. 6-8 ఉషా రా 12 19
ఉ వ 6-56 మొ, 8-40 వరకు
పునః తె. వ 4 44 నుండి
1957 జూన్ 15 శనివారం
శాలివాహనశకం తేది (25 3 1879)

సర్వసమ్మతమైన వేదిక

ఇల్లు వదలమనిచెబితే యెంత కష్టం! అట్లే ఇంటిని లోకవ్యాప్తం చేయమన్నా కష్టమే కాని మనదేశములో ఈ రెండు పద్ధతులు అనాదిగా వుంటూవున్నవి సంసారం వీడి సన్యసించమన్నారు. పృథివిని కుటుంబం బెనుకోమన్నారు. ఈ రెంటికి మధ్య మార్గాన్ని నేను సూచించాను. కాలం దానికి అనుకూలంగా వున్నది. విజ్ఞానయుగంలో చిన్న చిన్న కుటుంబాలు వుండనేరవు వా పథకం విజ్ఞానులకు, అర్థ శాస్త్రవేత్తలకు, ధర్మ శాస్త్రవేత్తలకు సమ్మతం కాగలదు. నా గ్రామదాన పథకం వీరందరికి సమ్మతమైన వేదిక కాగలదు.

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1957 జూన్ 15
శనివారము

కనడాలో నూతన ప్రభుత్వము

కనడా కామన్వెల్తు కూటమిలో చేరిన రాజ్యము. ఇది అమెరికా ఖండములోనిది. కనడాలో యీ మధ్య సాధారణ యెన్నికలు జరిగినవి. ఈ యెన్నికల ఫలితాలు గమనించదగినవి. ఇప్పటివరకు అక్కడ లిబరల్‌పార్టీ ప్రభుత్వములో నుండెను ఇరువది సంవత్సరాలకు పైగా యీ రాజకీయపక్షము అధికారములోనుండి పరిపాలనను నిర్వహించుచున్నది. ప్రస్తుత యెన్నికల ఫలితముగా యీ పక్షము ఓడిపోయినది. అంతే కాదు నిన్నటివరకు లిబరల్ పార్టీ మంత్రివర్గమున సభ్యులుగా నున్న ప్రముఖులుకూడ ఓడిపోయినారు కనడా ప్రజలు లిబరల్‌పార్టీ ప్రభుత్వము మారవలెనని కోరుచున్నట్లు స్పష్టమగుచున్నది ఇరువదిరెండు సంవత్సరాల పరిపాలనను నిర్వహించుచున్న పక్షమునుగూర్చి దేశములో కొంత అసంతృప్తి వ్యాపించుట సహజమే కావున ప్రజలు మార్పును కోరుటలో ఆశ్చర్యమేమియును లేదు.

మొత్తము 265మంది సభ్యులుగల కనడా శాసనసభలో యీ యెన్నికల ఫలితముగా యే యొక పక్షమునకుగూడ పూర్తి మెజారిటీ లభించలేదు. లిబరల్ పక్షము వారికి 103 సీట్లు లభించగా కన్సర్వేటివ్‌వారికి 111 సీట్లు లభించినవి. కడమ సీట్లు యితర పక్షాలకు లభించినవి. అందుచేత యే యొక పక్షముగూడ తనంతట తాను మంత్రివర్గ నిర్మాణము చేయగలిగిన స్థితిలోలేదు. అందుచేత అక్కడ మిశ్రమ మంత్రివరము తప్ప గత్యంతరములేదు. ఆ మిశ్రమ మంత్రివర్గము యెంతకాలము నిలువగలదో చూడవలసి యున్నది స్థానిక రాజకీయాలు పరిశీలించినవారు కనడాలో మరొకసారి సాధారణ యెన్నికలు జరుపక తప్పదని అభిప్రాయపడుచున్నారు సుస్థిర మంత్రివర్గ నిర్మాణమునకు యిది తప్పకపోవచ్చును ప్రస్తుతము శాసనసభలో అత్యధిక సంఖ్యాకులు సభ్యులుగా గలిగిన రాజకీయపక్షము కన్సర్వేటివ్ పక్షము అందుచేత వెంటనే కన్సర్వేటివ్‌పక్షమువారు మంత్రివర్గ నిర్మాణము చేయగలరు

కన్సర్వేటివ్‌లు అధికారములోనికి వచ్చినచో కనడా విడేకాంగ విధానము యెట్లుండగలదను ప్రశ్న సహజముగా ఉదయించుచున్నది ముఖ్యముగా భారతదేశముతో యికముందు కనడా సంబంధాలు యే స్వరూపము పొందగలవో కూడ ప్రశ్నకలుగుట సహజము గడచిన సంవత్సరాలలో అనగా లిబరల్ పక్షమువారు అధికారములో నుండిన కాలమున కనడా, ఇండియాల సంబంధాలు అత్యంత స్నేహపూరితముగా నుండినవి కనడా ప్రధాని అనేక పర్యాయములు భారత ప్రధానిని ప్రశంసించి, ముగ్గురు పంచ మహానాయకులలో శ్రీ నెహ్రూ ఒకరని ఉగ్గడించుట జరిగినది. భారత దేశము ఇంగ్లండురాజు సార్వభౌమాధికారము అంగీకరించక పోయినప్పటికిని, కామన్వెల్తులో నుండుటకు కనడా కృషియే ప్రధాన కారణమని చెప్పబడుచున్నది. ఇంగ్లండు, ఇండియాల మధ్య తీవ్ర అభిప్రాయభేదాలు వచ్చినప్పుడు కనడా ఉభయుల మధ్య సుహృద్భావమునకై విశేష కృషి గావించి యుండెను. ఈ విధముగా ఇండియా పట్ల కనడా అత్యంత స్నేహపూరితముగా వ్యవహరించుచుండెను. కన్సర్వేటివ్ పరిపాలనలో కనడా, ఇండియా సంబంధాలు యేవిధముగ మండునో చూడవలసి యున్నది.

భారత టెలిఫోన్ల పరిశ్రమ

ఉత్పత్తి శక్తి పెంపుకల

న్యూఢిల్లీ, జూన్ 13

ద్వితీయ పంచవర్షప్రణాళికా కాలంలో వెంకటగూడెంలోని భారత టెలిఫోనుల పరిశ్రమ ఉత్పత్తిశక్తిని పెంపొందించతలపెట్టబడింది ద్వితీయ పంచవర్షప్రణాళికా కాలం పూర్తి అయ్యేనాటికి ఈ పరిశ్రమలో 65 వేల టెలిఫోను పరికరాలు, 45 వేల ఎక్స్ఛేంజి తీగలు సాలీనా ఉత్పత్తి చేయబడతాయి

మొదటి సారిగా ఈ వ్యాపార సంస్థ తన వాటాదార్లకు 1955-56వ సంవత్సరంలో నూటికి రెండున్నర వంతుల డివిడెండును పంచిపెట్టింది. ఇందులో పెద్దవాటాదారైన భారత ప్రభుత్వానికి సుమారు 9 లక్షల రూపాయల మొత్తం డివిడెండుగా వచ్చింది 1956 మార్చి 31వ తేదీతో అంతమయిన సంవత్సరంలో యీ వ్యాపారసంస్థకు 25,99,570 రూపాయల నికర లాభం వచ్చింది.

హత్యకేసు విచారణ

హైద్రాబాదు, జూన్ 14

ఫస్టుక్లాసు సిటీ మెజిస్ట్రేట్ నవరతన్‌లాల్ నయ్యర్ బిన్ సాలె అను అతని భార్యని గూర్చిన కేసును విచారిస్తున్నారు. ఈ చావుకేసులో ఫిరోజ్‌ఖాన్, సుల్తాన్‌ఖాన్, షేక్ అలీ, చిరాగలీఖాన్ అను నల్గురు తగుల్కొని ఉన్నారు.

వీరు హైకోర్టు పోస్టాఫీసుకు ఎదురుగా గల మసీదుకు నయ్యర్ బిన్ సాలేను పిలిచి కత్తితో పొడిచారని ఆ గాయాలకు తరువాత అతను మరణించాడని తెలుస్తున్నది.

ప్రాంతీయ భాషలలో పరీక్షలు

హైద్రాబాద్, జూన్ 13

పదవుల నుండి తొలగింపబడిన ప్రాథమిక ఉపాధ్యాయులకు ప్రాంతీయ భాషలలో పరీక్ష జూన్ 24 25 తేదీలలో హైద్రాబాదులోని ప్రభుత్వ సిటీ కళాశాలలో జరుగుతుంది- హాలుటిక్కట్లు, టైంటేబిలు, ఇందుకు సంబంధించిన శాఖాలయాలకు పంపబడినవి.

ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను చట్టం

15 జూన్ నుండి అమలు

హైద్రాబాదు, జూన్ 14

ఆంధ్రప్రదేశ్ శాసన సభచే ఆమోదింపబడి భారత అధ్యక్షుని నమ్మతి పొందిన 1957 జూన్ 1వ తేదీ గల ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక గెజెటులో ప్రకటింపబడిన 1957 సం॥పు ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను చట్టం (1957 సం॥ పు ఆంధ్రప్రదేశ్ 6 వ చట్టం) 1957 జూన్ 15వ తేదీనుండి అమల్లోకి వస్తుందని ప్రజలందరికి ఇందుమూలముగా తెలియపరచడమయినది- ఇతర పూర్వము ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోఅమలులోగలచట్టముల స్థానే అనగా 1939సం॥పు మద్రాసు సాధారణఅమ్మకం పన్నుచట్టం1956 సం॥పుఆంధ్ర రాష్ట్రసాధారణ కొనుగోలు పన్ను చట్టం 1953 సం॥ పు మద్రాసుపొగాకు అమ్మకం పన్ను రిజిస్ట్రేషను చట్టం 1950సం॥పు హైదరాబాదు సాధారణ అమ్మకంపన్ను చట్టం మొదలైనవాటి స్థానంలో యీ చట్టం అమల్లోకి వస్తున్నది-

ఈ కొత్త చట్టం క్రింద సాధారణ పన్ను రేటు రూ॥ పాయికి 3 పయా పైసలు, పాత చట్టాల క్రింద రేటు రూ॥పాయికి మూడు పైసలు-

కొన్ని విలాస వస్తువులకు రాష్ట్రంలో ప్రభుత్వ పర్యాయం అమ్మకం అయినప్పుడు అదనపు పన్ను విధించబడుతుంది-

ఈ చట్టం క్రింద కొన్ని వస్తువులకు, రాష్ట్రంలో ప్రభుత్వ పర్యాయం అమ్మకం అయినప్పుడు సింగిల్ పాయింట్ అమ్మకం పన్ను విధించబడుతుంది-

మరి కొన్ని వస్తువులకు సింగిల్ పాయింట్ కొనుగోలు పన్ను విధించబడుతుంది

ఈ చట్టపు 4,5,6 షెడ్యూలులో ఉదహరింపబడినవస్తువులకుబహుముఖ అమ్మకం పన్ను వర్తించదు- సాధారణ వస్తువులకు పన్ను వేయుటకు సంవత్సరంలో కనీస వ్యాపార పరిమితి రు. 10,000 కాని పై వస్తువుల విషయంలో యీ విధమైన కనీస పరిమితి నిర్ణయం లేదు

ఉప్పు, విద్యుచ్ఛక్తి, మోటారు స్పిరిట్, కల్లు అమ్మకాలు చట్టంలో పన్నునుండి మినహాయించబడినవి. ఈ చట్టపు 5 వ. అనుబంధంలో చూపబడిన వస్తువులను కూడా పన్ను మినహాయిస్తూ ప్రభుత్వం ఒక ప్రకటన జారీచేసింది.

ఈ చట్టం అమలు తేదీకి పూర్వం వ్యాపారంచేస్తూ, చట్ట రీత్యా పన్ను విధింపబడుటకు అర్హులైన వ్యాపారస్తులందరూ, యీ చట్టం అమలు జరిగిన 30 రోజులలోగా, పన్ను విధించు అధికారికి గత 12 నెలల కాలంలో తమ వ్యాపార పరిమితులకు సంబంధించిన లెక్కలను సమర్పించుకోవాలి అదేవిధంగా యీ చట్టంక్రింద పన్ను విధింపుకు అర్హులైన వారుకూడా తమ వ్యాపార అంచనాను కూడా తయారు చేసి పంపుకోవాలి

ఈ పన్నును అమ్మకం పన్నుల శాఖవారు విధించి వసూలు చేస్తారు-

బ్రేజరీలో నేరుగా గాని, పన్ను విధించు అధికారిపేర క్రాసుచేయబడిన చెక్కు రూపంలోగాని, లేక ఆయన కు ని యార్డరు ద్వారా గాని, లేక ఆయన కే నగదు రూపంలోగాని పన్ను చెల్లించుకోవచ్చు-

ప్రతి సంవత్సర వ్యాపార పరిమితి రు. 7,500 లేక అంతకు మించి గల ప్రతి వ్యాపారస్తుడు తన పేరు డీలరుగా రిజిస్టరు చేయించుకోవాలి- చట్టపు 2, 3, 4 అనుబంధాలలో ప్రస్తావించబడిన వస్తువులలో వ్యాపారము చేయువాడ ఆ వస్తువులలో తమ వ్యాపార పరిమితి ఎంత అయినప్పటికి ప్రత్యేకంగా రిజిస్టరు చేయించుకోవాలి- కేవలం ఆ వస్తువులలో మాత్రమే వ్యాపారము చేయువారికి ఇది వర్తించదు- రిజిస్ట్రేషను రుసుం సంవత్సరానికి అరు రూపాయలు

ఈక్రింద చూపిన వ్యాపార పరిమితులుగల సందర్భాలలో ఉదాహరింపబడిన అమ్మకంపన్ను అధికారులు పన్ను విధింపు అధికారులుగా ఉంటారు-

అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్. సంవత్సరానికి రు- 50 వేల వరకు వ్యాపార పరిమితి, డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ సంవత్సరానికి రు 50వేలు మించి, రు 5 లక్షలకు మించనియడల కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ సంవత్సరానికి రు 5 లక్షలకు వ్యాపార పరిమితి మిగిచిన యడల-

భారత ప్రభుత్వపు స్కాలర్‌షిప్పులు

హైదరాబాదు, జూన్ 14

షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు జాతులు ఇతర వెనుకబడిన వర్గాల స్కాలర్ షిప్పుల బోర్డు వారు, స్కాలర్ షిప్పులకు అర్హులుగ గుర్తింపబడిన ఆయా వర్గాలవారికి స్కాలర్ షిప్పులు ఇవ్వనున్నారని భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ప్రకటించింది భారతదేశంలో చట్ట రీత్యా స్థాపింపబడిన ఏదైనా ఒక విశ్వవిద్యాలయపు పరీక్షలో కాని, ఆమోదింపబడిన మరొక విశ్వవిద్యాలయములో దానికి సమానమైన పరీక్షలో కాని, లేక సెకండరీ విద్య బోర్డువారి పరీక్షలో కాని ఉత్తీర్ణులైన అభ్యర్థులు యీస్కాలర్ షిప్పుల కొరకు దరఖాస్తుచేయవచ్చు- దరఖాస్తులు దిగువ తెలిపిన విధంగా పంపుకోవాలి.

1- కేంద్ర దరఖాస్తుతోపాటు ఒక పార్లమెంటు సభ్యుడు లేక రాష్ట్ర శాసన సభ్యుడు లేక మునిసిపల్ కమిషనర్ లేక జిల్లా బోర్డు సభ్యుడు లేక గెజిటెడ్ అధికారిఅభ్యర్థి లేకఅభ్యర్థిని భారతపౌరుడని షెడ్యూల్డుతరగతులు, షెడ్యూల్డుజాతులు లేకఇతర వెనుకబడిన వర్గాలకు చెందిన వారని తెలియజేస్తూ ఇచ్చిన సర్టిఫికెట్టు పంపాలి.

పైపేరాలో పేర్కొనబడిన అభ్యర్థులకు భారత ప్రభుత్వ అనుమతితో లోబడి బోర్డువారు యీ క్రింద పేర్కొనబడిన విషయాలలో భారత దేశంలోని ఆమోదింపబడిన సంస్థలలో విద్యాభ్యాసము చేయుటకై స్కాలర్ షిప్పులు మంజూరు చేస్తారు

1 వైద్యశాస్త్రము, దీనికి సంబంధించిన ఇతర విషయాలు, నర్సింగ్ సహా, 2 ఇంజనీరింగ్, సివిల్శాస్త్రము 3 వ్యవసాయం, అటవీ శాస్త్రము పశువైద్య శాస్త్రము, 4 టెక్నాలజీ, 5 సైన్సు, 6- విద్య, సాంఘిక సేవ, 7- హ్యూమానిటీస్, సాంఘిక శాస్త్రము, లలిత కళలు, భాషలు 8- కామర్సు 9 న్యాయ శాస్త్రము, గ్రంథాలయ శాస్త్రము-

స్కాలర్ షిప్పులు ఇవ్వడానికి అర్హులైన వ్యక్తులు అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్, పోస్టు మెట్రిక్యులేషన్ డిప్లొమా కోర్సులలో ప్రవేశము పొంది యుండవలెను- అభ్యర్థి యూనివర్సిటీ విద్య అభ్యసిస్తూ ఉండనియడల అభ్యర్థిదదుపుతున్న కోర్సు రాష్ట్ర ప్రభుత్వము లేక కేంద్ర ప్రభుత్వము ఆమోదము పొందియుండవలెను ఈ కోర్సులలో ప్రవేశమునకు మెట్రిక్యులేషన్ పరీక్ష లేక దానితో సమానమైన పరీక్ష లేక అంతకంటె పెద్ద పరీక్షలలో ఉత్తీర్ణులై ఉండట అర్హతగా ప్రకటింపబడ్డ గలదు-

విద్యాభ్యాసములో ఒక దశలో ఉత్తీర్ణులై అదేదశలో మరొకవిషయములో విద్యాభ్యాసము చేయువారు యీ స్కాలర్ షిప్పులకు అర్హులు కారు.

ఒకావొక వృత్తి విద్యావిధానములోవిద్యాభ్యాసము పూర్తి చేసిమరొక విధానములో విద్యాభ్యాసము చేయుచున్నవారు వీటికి అర్హులు కారు- కాని అదే వృత్తి విద్యా విధానములో ఉన్నత విద్యకొరకు పరిశోధన చేయుచున్నవారు వీటికి అర్హులుగా పరిగణింపబడుదురు-

కౌన్సిల్‌చార్, డిప్యూటీ కౌన్సిల్‌చార్ హోదా తగ్గనటువంటి ఒక రెవిన్యూ అధికారి అభ్యర్థి తలిదండ్రుల లేక పోషకుల ఆదాయమును గురించి ఇచ్చిన సర్టిఫికెట్ జత పరచవలెను

స్కాలర్ షిప్పులకు దరఖాస్తులు అభ్యర్థులు ప్రస్తుతం చదువుతున్న లేక చివరదఫా చదివిన సంస్థల అధిపతులద్వారా నిర్ణీత ఫారంతో పంపబడవలెను- ఈ దరఖాస్తులు షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు జాతులు, ఇతర వెనుకబడిన వర్గాల స్కాలర్ షిప్పుల బోర్డు కార్యదర్శి, విద్యా మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ 2 చిరునామాకు పంపవలెను

సికింద్రాబాద్ వస్త్ర వర్తకుల సంఘం

సికింద్రాబాద్ జూన్ 14

పై సంఘ గౌరవ కార్యదర్శి జాలూరి వీరేశలింగం గారిలా తెల్పుచున్నారు

ఆంధ్రప్రదేశ్ జనరల్ సేల్సు టాక్సుయాక్టు పరిధిలోనున్న, మధ్యమ తరకరకముల బట్టపై క్రమముగా 9శాతి 6శాతి 3శాతి సేల్సుటాక్సు విధించబడి జూన్ 1వ తేదిగల ఆంధ్రప్రదేశ్ గెజెటులో యాక్టు ప్రకటింపబడినది. అధికతరమైన రేటు చొప్పున టాక్సు విధించుటవలన యిచ్చటి వ్యాపారము పూర్తిగా కుంటుపడుటకుగల అవకాశములు చాల బలవత్తరమైన పరుగుటవలన ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఆంధ్ర, హైద్రాబాదు సేల్సుటాక్సు యాక్టుల ఏకీకరణను ప్రస్తుతానికి విరమింపవలసినదని ప్రభుత్వమునకు మెమొరాండం సమర్పించుటయైనుగాని మా మొర పెడచెవిపెట్టకందువలన వ్యాపారము జరుగుటకే అవకాశము లేని పరిస్థితులనుటవలన ది 12-6-1957 తేదీన జరుపబడిన మహాజన సమావేశములో సమస్త కార్యవర్గమును మారోరిక అనగా హైద్రాబాదు జనరల్ సేల్సుటాక్సుయాక్టు క్రింద విధింపబడుచున్న రేటుప్రకారమే ఆంధ్రప్రదేశ్ జనరల్ సేల్సు టాక్సుయాక్టు క్రిందకూడ విధింపబడునట్లు సవరించువరకూ దుకాణములు బందుచేసి హర్తాల్ చేయుటకును ప్రభుత్వమునకు ఎట్టి టాక్సులు చెల్లించకుండుటకును తీర్మానింపబడిన ప్రకారము ది 15-6-57 తేదీనుండి దుకాణములు బందుచేసి హర్తాల్ జరుపబడునని తెలియజేయుచున్నాము.

1956-57 లో కాఫీ ఎగుమతి

14050 టన్నులకు ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 14

1956 57 వంట నుండి అదనంగా 3 వేల టన్నుల కాఫీ ఎగుమతికై విడుదల చేయబడినది- ఇంతకు పూర్వం ఎగుమతికై 11050 టన్నుల కాఫీ అలాట్ చేయబడి ఉండెను- 1956-57 కాఫీ ఉత్పత్తి 40 వేల టన్నులకు మించగలదని ఆధికారికంగా అంచనా వేయబడినది 1957 సంవత్సరం దేశపు అవసరాలకు తగినంత ఉండడమే కాక 1958 అవసరమైన నిల్వలను ఉంచుకొనే భారత ప్రభుత్వం 1956- 57 లో 14050 టన్నుల కాఫీ ఎగుమతికి నిర్ణయించినది-

రంగూన్‌లో ప్లేగు జ్వరం

2449 మందికి సోకట

రంగూన్, జూన్ 14

రంగూన్ నగరంలోను దాని పరిసరములలోను 2449 మందికి ఇన్ఫ్లుయెంజా సోకినటుల ఆరోగ్య శాఖాధికారులు తెలుపుచున్నారు- ఇంతవరకు ఈ వ్యాధివల్ల ఎవరూ మరణించలేదు- రంగూన్‌కు ఇతర దేశాల నుండి వచ్చుచున్న వారిని విమానాశ్రయ అధికారులు పరిశీలిస్తున్నారు-

పశ్చిమ పాకిస్తానులో కాందిశీకులు వదిలిపెట్టిన చరాస్తులు

న్యూఢిల్లీ, జూన్ 14

పశ్చిమ పాకిస్తానులో కాందిశీకులు వదిలిపెట్టిన చరాస్తులను విక్రయించగా వచ్చిన మొత్తం భారత పాకిస్తాను దేశాల పంపిణీ క్రింద భారతదేశానికి అందింది-

పశ్చిమపాకిస్తానులో చరాస్తులను వదిలిపెట్టి వచ్చిన కాందిశీకులు లేదా వారి వారసులు తమకు రావలసిన మొత్తాన్ని కోరుతూ తక్షణం కేంద్ర పునరావాస కల్పన మంత్రిత్వశాఖకు దరఖాస్తులు పంపుకోవాలి.

బోర్డువారు ఆమోదించిన సంస్థలలో మాత్రమే యీ స్కాలర్ షిప్పులు మంజూరు చేయబడగలవు.

తెలంగాణా ప్రాంతంనుండి వచ్చే దరఖాస్తులు నిర్ణీత ఫారంలో 1957 జూలై 20వ తేదికి మించకుండా హైద్రాబాదులోని విద్యాశాఖ డైరెక్టరుకు పంపవలెను. ఆతేదీ అనంతరం వచ్చే దరఖాస్తులు అంగీకరింపబడవు- ఇతర వివరములు దరఖాస్తు ఫారములకొరకు హైద్రాబాదులోని చావల్‌రోడ్డులోగల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు విద్యాశాఖా డైరెక్టరును కలుసుకోవచ్చును

టాక్సు రద్దు చేయవద్దు

మానుకోట, జూన్ 14 కో

ప్రాగ్రెసివ్ గ్రూప్ వారు యీ క్రింది విధంగా ప్రకటించుచున్నారు

సుమారు నాలుగు అయిదువందల కుటుంబాలు జీవించుచున్న అగ్గిపెట్టెల గిన్నె మూసివేయబడినది దీని అభివృద్ధికై ప్రజలు ఎన్ని విజ్ఞప్తులు పంపుకొన్నను అరణ్య రోదనమే అయినది ఫారెస్టు ఆఫీసు తీసివేయబడినది పార్కు స్థలము పగం ఇతర విషయములపై ఆక్రమింపబడినది. మిగతా నగరమును నిలుపుకొనుటకు చాలా కష్టమైనది ఎంతో శ్రమపడి జాతీయ వికాస కేంద్రమును తెచ్చి నప్పటికీ బడ్జెట్ అధికారులకే సరిపోవుటలేదు. ఇకప్రస్తుతము వ్యవసాయ సహకార సంఘమును రద్దు చేయు ప్రయత్నం జరుగుచున్నది రేకులు, సిమెంటు, వ్యవసాయపు పనిముట్లు లభింపక అధిక ధరలకు కొనుటయో లేక ఖమ్మం వరంగల్‌లకు డి ఎన్నో ఇబ్బందులతో తెచ్చుకొనుటయో జరుగుచున్నది వ్యవసాయదారులు చాలా బాధపడుచున్నారు అట్టి పరిస్థితులలో 'టాక్సు' ఎత్తివేయు ప్రయత్నము కూడదు.

శ్రీ పట్టాభి హైద్రాబాద్ ప్రయాణం

భోపాల్ స్టేషన్‌లో ఘనమైన వీడ్కోలు

భోపాల్, జూన్ 14

పదవీ విరమణ చేసిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారికి భోపాల్ రైల్వే స్టేషన్‌లో హృదయ పూర్వకమైన వీడ్కోలు ఇవ్వబడినది. వీరు నేటి ఉదయం గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో హైద్రాబాదుకు బయలు దేరారు. అయిదు సంవత్సరాలు శ్రీ పట్టాభి మధ్యప్రదేశ్ గవర్నర్‌గా తన సేవలు చేశారు.

భోపాల్ రైల్వేస్టేషనుకు రాగానే శ్రీ పట్టాభికి స్టేషన్ ఎదురుగాగల మైదానంలో రాష్ట్ర పోలీసు గౌరవ వందనాన్ని సమర్పించారు వీరిని నూతన గవర్నర్ శ్రీ పటాస్కర్ ముఖ్యమంత్రి కట్జూ స్థానిక కాంగ్రెస్ నాయకులు అధికారులు అనధికారులు సాగనంపారు-

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

స్పీకర్ ఎ కాశీశ్వరరావు నందిగామకు 19 వ తేదీన బయలుదేరి విజయవాడ మీదుగా తిరిగి హైద్రాబాదుకు 25 వ తేదీన చేరుకొనగలరు.

లేఖాజాలము

ప్రసూతి శాల ఆవశ్యకత

అయ్యా!

మెదక్ నగరము దాదాపు 23 వేల జనాభా కలిగియున్నది. దీనికి నిజాంసాగర్ నుండి విద్యుచ్ఛక్తి సరఫరా అవుచున్నది పట్టణములో నల్లాలు అమర్చుటకుగాను కేంద్రప్రభుత్వమునుంచి 8/90 లక్షల ధనము అప్పురూపకముగా లభించుచున్నది నగరములో పైపులేసి పద్ధతిని అభివృద్ధి పరచుటకు ప్రయత్నము జరుగుచున్నది

మెదక్ పట్టణములో జిల్లా కేంద్ర కార్యాలయములు లేవు

ఇట్టి నగరమున ప్రభుత్వ వైద్యశాల ఒకాయన డాక్టర్‌తో పనిచేయుచుండి భవనములోకలదు ఈ వైద్యశాలను అభివృద్ధి పరచవలసిన అవసరం చాలా కలదు- ఈ దవాఖానాకు మరొక డాక్టర్ కూడా అవసరము

మెదక్ పట్టణంలో ప్రసూతిశాల లేదు. ఇందువలన స్త్రీలకు చాలా ఇబ్బంది కలుగుచున్నది డబ్బుగల వారు హైద్రాబాద్‌కు రాలేకపోయినా బీద స్త్రీలు యింటి వద్దనే ప్రసవయత్నములకు లోనగుచున్నారు.

గత 5 సంవత్సరముల క్రిందట హైద్రాబాద్ రాష్ట్ర శాసనసభ్యులయిన శాంతాబాయిగారు మెదక్‌కు దయచేసినప్పుడు ప్రసూతిశాల నిర్మాణమునకై స్థానిక వ్యాపారులచే సుమారు 4000/ ధనము సేకరించి ఇవ్వబడినది. ఇది ప్రభుత్వముకు డిపాజిట్‌గా యుంచబడినట్లు తెలిసినది కాని దురదృష్టమేమన ఇంతవరకు అట్టి ప్రసూతిశాల నిర్మాణము కాలేదు ఈ విషయమై ప్రభుత్వము తగు చర్య తీసుకొని వెంటనే ప్రసూతిశాల స్థాపనకు ప్రస్తుత ఆస్పత్రి విస్తరణకు పూనుకోవాలని ప్రార్థన.

ఇట్లు
ఉసిరికపల్లి పంచయ్య
మెదక్ 14-6-57

పాడెపై దేవాలయ ప్రవేశం

జడ్చర్ల, జూన్ 14

10-6-57 తేదీనాడు కాటేరమ్మపేట, జడ్చర్ల, బండమోయిపల్లి హరిజనులు సాయంత్రం 5 గంటలకు భజనలతో కొరమ్మపేట దేవాలయములో ప్రవేశించిరి. మరియు 6 గంటలకు గ్రామ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అబ్బారాపుగృహమునందు సభ జరుపబడెను అందులో హరిజనులతో పీట వసులను చేయించుటకూడదని పీట మద్యము, సారా నిషేధించగూడదని డా॥ చంద్రభూషణ్ మరియు శ్రీ అంబురావు గారలు ప్రభోధించిరి.

మునిసిపల్ కార్పొరేషన్ హైద్రాబాదు ఆంధ్రప్రదేశ్

ప్రకటన

ఈ ప్రకటనద్వారా ఎల్లరకు తెలియపరచడమేమనగా వాంపల్లి సరాయి (సత్రము) ఆవరణలో హైద్రాబాదు పురపాలకసంఘముచే 3 మడిగెలు కొత్తగా నిర్మింపబడినవి వీటి కిరాయ ఈ క్రింద సూచించినప్రకారము నిర్ణయింపబడినది అనేకులు ఈ మడిగెలను కిరాయపై పొందుటకు దరఖాస్తులు పెట్టుకొన్నారు కావున వీటిని కిరాయదారు నుండి 3 సంవత్సరముల హక్కుకొరకు జూన్ 20 వ తేది గురువారము పగలు 12 గంటలకు అదేచోట హరాజీ కాగలదు వీటి విషయమై హరాజీ నియమములు మరియు కిరాయషర్తులు దారుస్సఫా హైద్రాబాదు మ్యునిసిపల్ కార్పొరేషన్‌లో కార్యాల

టైమ్‌కు అందుకోండి.

టైమ్ చాలా విలువైనది



స్విస్ "ఒమొడాక్స్" గడియారములు

సైన్సెస్ ఇంపోర్టర్స్, సంప్రదించండి.

యమ్. యల్. షా

3123/1, గాంధీరోడ్, అహమ్మదాబాద్.



కోక్ సైట్

మితవ్యయ వంట చెరుకు

మితవ్యయము నిలిచి కాలును

త్వరలో వెలుగును, పాత్రలు నల్లబడవు,

ప్రతి చోట దొరుకును

స్టాకిస్టులు దొరుకు స్థానము

రీజినల్ రీసెర్చ్ లేబొరేటరి

ఉప్పల్ రోడ్, హైద్రాబాదు.

ఫోన్ 5038.

రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్ ఫోన్. 6415.

గన్‌ఫౌండ్రి హైద్రాబాద్ ఫోన్ 5118.

జిల్లా కేంద్రాలలో ఏజంట్లుగలరు

ఉషా మెషీన్ సుకిస్తులపై తీసికొనండి.

సులభమైన నియమావళి వివరములు -

మా రెండు దుకాణములలో మెషీలు కిస్తులపై

హైద్రాబాద్, సికింద్రాబాద్‌లో అమ్మబడును.

A.A

ఆహార మండలాలు

బొంబాయి-కలకత్తాలతో ధాన్యం కేంద్రంచే సంప్రదింపు

న్యూఢిల్లీ, జూన్ 13

ఆహార విషయకంగా కేంద్రాన్ని మూడు మండలాలుగా ఏర్పరచడంతో ఇప్పుడు ఢిల్లీకి పంజాబ్‌నుండి గోధుమ సరఫరాకు పూర్వంగల అవరోధాలు తొలగింపబడినవి. బొంబాయి, కలకత్తా పట్టణాలకు ఇతర పరిసరములనుండి ధాన్యంరవాణాపై ఉండబడిన నిర్బంధాలు ఇంకా నడలింపబడలేదు ఈ పట్టణముల ఆహార అవసరముల కేంద్రం తాను ఇతర శాఖలనుండి తెప్పించే ఆహార ధాన్యములనుండి తీర్చగలదు

బీహార్ గోధుమ అవసరాలు గోధుమనుండే రాష్ట్రాలు పంజాబ్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్‌లనుండి తీర్చబడదు. కేంద్రం ఈ రాష్ట్రానికి దిగుమతి చేయబడు ధాన్యంనుండి సరఫరాచేసి దాని గోధుమ అవసరాల తీర్చగలదు. బిహార్‌కు గోధుమ సరఫరాచేయబడుచున్నది గూడా.

జోగిపేట పట్టు పారిశ్రామికుల పాట్లు

జోగిపేట, జూన్ 13

జోగిపేటలో స్థానిక కార్యకర్తల ఉత్సాహంతో పట్టు పారిశ్రామికుల అభివృద్ధికి "పట్టు చేనేత సహకార సంఘం" స్థాపించి సుమారు 2 సంవత్సరములు గడచెను. స్థాపించగానే జోగిపేట, అందోలూ అల్లాదుర్గం మొదలగ్రామ పారిశ్రామికులు అతి ఉత్సాహంతో సభ్యులుగా చేరి అతి తొందరగా తగిన వాటా ధనం కూర్చిరి. మాజీ ఉపమంత్రి శ్రీ విరూపాక్షప్పగారికరకమలములతో ప్రారంభోత్సవం జరిపించిరి కొంత ప్రయత్నంతో ప్రభుత్వం వారు ఇవ్వతగిన వాటాధనంతో సహాయపడినారు కాని ఋణం మంజూరి కాలేదు కాని అట్టి వాటా ధనంతోనే పరిశ్రమ ఆరంభించగా పారిశ్రామికుల జీవితంలో నూతనోత్సాహం కేరెత్తినది. కాని పట్టు ఖరీదుకు తగినంత ధనం లేక ఉద్దెర కొనుగోలుపై సుమారు ఒక సంవత్సరం మాత్రమే సొసైటీని మంచిగానడపించగలిగినారు. సిద్ధమైన వస్త్రములు (నల్సిడి లేని కారణాన స్థానికంగా అమ్ముకం కానందున) హై. కే. చే. సం. సంఘం వారికి ఇస్తూ పారిశ్రామికులకు కూళ్ళు యిస్తూ వచ్చినారు. ఈ విధంగా నడిపించుటలో అధ్యక్ష కార్యదర్శులు అనేక కష్టాలకు గురియై షేర్ క్యాపిటల్ కొరకు చిన్న ఆఫీసర్ నుంచి పెద్ద ఆఫీసర్ల వరకు భగీరథ ప్రయత్నం చేసిరి. ఇందుకు కే. చే. సంఘం వారు గూడ అధికంగా సాహాయపడిరి కాని ఫలితం శూన్యం! ఒకసారి కొంత రకం మంజూరిఅయ్యి సంవత్సరం ఆఖరు తేదీలో పైనుంచి చెక్కు వచ్చుట అది క్రింది కార్యాలయం చేరేవరకు తేదీ గడచిన కారణంగా వాపసు వెళ్ళడం జరిగినది. సొసైటీ స్థాపించి రెండు సంవత్సరాలు అయినను షేర్ క్యాపిటల్ మంజూరికాక పారిశ్రామికులుకూలి లేక అనేక అవస్థలకు గురియై జీవితం గడచుట దుర్భరమైనది- కాని ఆఫీసులో పనిచేయు క్లర్కు, ప్యూన్, మొ॥ లగు వారికి వేతనం ఇచ్చుటకు ఏ మాత్రం డబ్బు లేదు వరమేశ్వరుని పై భారంవేసి సొసైటీ మూసివేయక ఇంకా ప్రయత్నంతో నడపుచున్నారు. ఇంత వరకు అప్పు మంజూరి అయినట్లు తేలాటి సూచనలు కనపడటలేదు

జొన్నల పంట తుది అంచనా

న్యూ ఢిల్లీ, జూన్ 13

1956 57వ సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన జొన్నలు, గంటెల పంటలకు అంచనా ప్రకారము, వర్తమాన సంవత్సరంలో 6,68,56,000 ఎకరాలలో యీపంట వేయబడిందనీ, ఉత్పత్తి 10,353,000 టన్నులు ఉండగలదనీ తెలుస్తోందని కేంద్ర, ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్థిక గణాంక శాఖ కార్యాలయం నేడు అధికారికంగా ప్రకటించింది నిగటి కంటే యీ ఏడాది పంట విస్తీర్ణం నూటికి 2.9 వంతులుతగ్గింది ఉత్పత్తి నూటికి 3.7 వంతులు పెరిగింది

గ్రామ వార్తలు

జోగిపేటలో 'మనూరు' నాటక ప్రదర్శనం

జోగిపేట, జూన్ 13

8-6-57 రాత్రి 11 గంటలకు ప్రభుత్వ సమాచారశాఖవారి నాట్య బృందము జోగిపేటలో 'మనూరు' నాటకమును ప్రదర్శించారు సుమారు వేయి మంది ప్రదర్శనమును చూచినారు.

ఆంధ్ర ప్రాంతీయ మరాఠ (ఆరె) సంఘం

వరంగల్, జూన్ 13

హనుమకొండలో 9 6 1957 తేదీన వరంగల్ జిల్లాలోని మరాఠ, (ఆరె) పతినిధుల సభ శ్రీయుత పులి అయిలయ్య ముదిరాజ్ వరంగల్ జిల్లా వెనుకబడిన జాతుల సంఘ అధ్యక్షులు అధ్యక్షతన సమావేశమై సూచన కార్యవర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకొంటిరి.

ఈ సమావేశంలో శ్రీ వి వెంకట్రామనర్సయ్య జిల్లా వెనుకబడిన జాతుల సంఘ కార్యదర్శిగారు మాట్లాడుచు, భారత ప్రభుత్వము మరియు రాష్ట్రప్రభుత్వాలు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కేటాయించినరు. 91 కోట్లు వెనుకబడిన అన్ని జాతులకు వినియోగించుచున్నవని ఇట్టి నదవకాశాన్ని ఆరె సంఘము వారు కూడా వినియోగించుకోవాలని కోరిరి.

శ్రీ యస్. నర్సింహారావుగారు కూడా సంఘ అభివృద్ధిని కాంక్షించిరి. ఎన్నుకోబడిన కార్యవర్గము ఇలా ఉన్నది

అధ్యక్షులు. జనార్దన్‌రావు సింధియా; ఉపాధ్యక్షులు హింగ్ నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి సాండవరి బాపురావు, కార్యదర్శి గుండెకారి ఆనందరావు కోశాధికారి గుండెకారి చంద్రరావు, ఆర్గనైజర్స్ కాల్గుపురి రామన్న, హెడ్గె రామారావు, సభ్యులు కోలే దేవారావు, మోకుడే బాలరావు, హండ్గె బాపురావు

తాలూకా ఆఫీసులలో కలరా

అందోలు, జూన్ 14

పెంకటి, బుజరానుపల్లి, కొత్తాలుపల్లి రేగోడుగ్రామాలుపర్యటించిన మీదట బస్వమాణయ్య ఎం-ఎల్ ఏ ఇలా తెలుపుతున్నారు.

9-6 57 నాడు గొట్టుముక్కుల గ్రామములో కలరాచే 20 మంది చనిపోయినారు. 11 మంది రోగగ్రస్థులై యుండిరి.

మలకాపురంలో ఇద్దరుకలరావల్ల చనిపోయినారు. యేలుగొండలో ఇరువురు చనిపోయినారు

ఆర్యవైశ్య సంఘ స్థాపన

మంథెన, జూన్ 14

ఈమధ్య దొంతుల రాజయ్యగారిఅధ్యక్షతన మంథెన ఆర్య వైశ్యులు సమావేశమైరి- ఆర్యవైశ్యమహాసభ ఆర్గనైజరు శ్రీ కందుకూరి వీరయ్యగారు తమ ప్రారంభోపన్యాసములో సంఘ ఉద్దేశములు వివరించిరి శ్రీ కొమరవెల్లి రామయ్యగుప్త బందా కిష్టయ్య, యిల్లెందుల రాజయ్య రావికంటి రామయ్య గారలు ఉపన్యసించిరి. తరువాత యీక్రింది కార్యవర్గము ఎన్నుకోబడినది.

దొంతుల రాజేశం గుప్త అధ్యక్షులు, యిల్లెందుల చిన్న పుల్లయ్య ఉపాధ్యక్షులు, రావికంటి వీరయ్య కోశాధ్యక్షులు, ఇల్లెందుల రాజయ్య ప్రధాన కార్యదర్శి, యిల్లెందుల లింగయ్య సహాయ కార్యదర్శి

సభ్యులు, రేపాల లింగయ్య, రావికంటి రామచంద్రం దొంతుల రాజయ్య, కక్కడపు బుచ్చిరాజం, కొమరవెల్లి రామయ్య గుప్త, కొమరవెల్లి చిన బుచ్చయ్య

స్థాయీసంఘ సభ్యులు.- కొమరవెల్లి రామయ్య గుప్త, యిల్లెందుల రాజయ్య

పాఠశాల పారితోషికోత్సవము

దూపెల్లి, జూన్, 13

గౌరవనీయులైన శ్రీ కొండా వెంకట రంగారెడ్డి హోం మంత్రిగారు దూపెల్లి స్కూల్ భవనానికి ప్రారంభోత్సవము ఈనెల 7వ తేదీన చేశారు ఇట్టి స్కూల్‌కు శ్రీ సుబ్బారెడ్డిగారి కొమారుడు భూదానమిచ్చారు శ్రీ రాజిరెడ్డి డెవలప్‌మెంటు సదర్ దూపెల్లిగారి అధ్యక్షతన స్కూల్ భవనము కట్టబడినది

కడప జిల్లాలో భూదానోద్యమం

ఆనందాశ్రమం, 13 6-57

భూదానోద్యమము అవతరించినదాదిగ, ఉద్యమముపట్ల సానుభూతి, సహకారము నెరపిన జిల్లాలలో కడప జిల్లా ఒకటి ముఖ్యముగా జిల్లాలోని ప్రముఖులు, శాసన సభ్యులు కాంగ్రెస్ తదితర రాజకీయ పార్టీ నాయకులు, ఉద్యమము వ్యాప్తికి ఎల్లవ్వుడు తమ హృదయపూర్వక సహకారాన్ని అందిస్తూ వస్తున్నారు- అటు ప్రజాసహకారము, ఇటు రాజకీయపక్షాల తోడ్పాటుతో భూదానసందేశము పల్లెపల్లెనా వినిపించుటకు విశేషముగా తోడ్పడ్డాయి.

తొలినుండి సహజముగా గాంధీజీ నిర్మాణ కార్యక్రమములో ఆర్థిక సమానత గ్రామరాజ్య అవతరణలో విశ్వాసంతో పని జేయుచున్న ఆనందాశ్రమమువారు ఈకార్య క్రమాన్ని చేపట్టిరి. ఆశ్రమ కార్యకలాపాలలో భూదాన్యము నకు ప్రాముఖ్యము నిచ్చి కృషి సలుపుతూ వచ్చిరి. వివిధ తాలూకాలలో చురుకైనఉద్యమము పట్ల శ్రద్ధాసక్తులు కలిగిన 6 మంది కార్యకర్తలతో ఉద్యమ విస్తరణకు అహర్నిశలు పాటుబడుచున్నారు- గత సంవత్సరము వినోబాజీ పాదయాత్రానంతరము ప్రజాసహకారము కార్యకర్తల దీక్ష తెంపాంది ఉద్యమము బలపడుటకు మరింత దోహద మొసగినది- గ్రామదానముల సంఖ్య నానాటికి పెరుగుతూ వచ్చినది-

భూ సేకరణ

జిల్లాలో ఇంతవరకూ 16092 ఎకరముల భూసేకరణ జరిగినది. ఈ భూములలో 50 మొదలు 100 ఎకరములవరకు గల భూఖండములు 20 ఉన్నవి- 100 మొదలు 200 ఎకరములవరకు గల ఖండములు 7,200 నుండి 300 వరకు గల ఖండములు 3,400 నుండి 500 వరకు గలవి 2 ఖండములున్నూ యున్నవి. 3070 ఎకరములు గల ప్లాటు ఒకటి యున్నది- వీటిలో తరి, ఖుష్కి భూములున్నవి- 3 పేల ఎకరములు దానమిచ్చిన భూఖండములో ఆదర్శ గ్రామ నిర్మాణం కొరకు ప్రయత్నం జరుగుచున్నది- భూమి లేని కుటుంబములవారు అచ్చట స్థిరవాసము ఏర్పరచుకొనుటకు సిద్ధముగా యున్నారు. భూమి సారవంతమైనది. పశుపోషణ కనువుగా, కొండవాలు కూడ కలదు. నీరు బావులలో పైనన పడగలదు- అన్ని రకముల పంటలు పండగలవు.

గత రెండుమాసాలనుండి భూవితరణ కార్యక్రమము కూడా ప్రారంభింపబడియున్నది జిల్లాలో వివిధ గ్రామాలలో భూమిలేని 302 కుటుంబములవారికి 1971 94 ఎకరముల భూమిని వితరణ చేయబడినది వితరణ మరింత వేగముగా కొనసాగించి 1957 అంతమునకు వితరణ కార్యక్రమము పూర్తి చేయవలయునని సంకల్పము జరిగినది.

గ్రామ దానము

వినోబాజీ యాత్రానంతరము భూదానము కంటే గ్రామదానాల పైననే దృష్టి కేంద్రీకరించి కార్యకర్తలు పనిచేసిరి ఆంధ్రలో కెల్ల గ్రామ దానములలో కడప జిల్లా ప్రథమ స్థాన మాక్రమించుచున్నది. బద్వేలు, శిగ్గపటం రాజంపేటతాలూకాలలో 70 గ్రామదానములు లభించినవి- గ్రామ దానములలోని కుటుంబముల సంఖ్య 1738 ఈ గ్రామాల మొత్తం జనాభా 8973 విస్తీర్ణము 2815 65 ఎకరములు ఈగ్రామముల అభివృద్ధికి కావలసిన పారిశ్రామిక పరిశీలనలు (సర్వే) పూర్తి చేయబడినవి. ఎచ్చటెచ్చట వ్యవసాయాభివృద్ధికి పరిశ్రమల అభివృద్ధికి పనతులు కలవో పరిశీలించబడినవి. ఈగ్రామాలలో ప్రజలు స్వయంకృషి కోసం చిన్న చిన్న రోడ్లూ బావుల రిపేర్లు మొదలగు కార్యక్రమములు సామూహిక కృషితో ప్రజలు సాగించుచున్నారు స్వయంసహాయం ప్రాథమిక సూత్రముగా, సహకారము సమానత ఆదర్శాలతో గ్రామాభివృద్ధికి పాటుపడుటకై గ్రామీణుల సమీకరణకు కృషి జరుగుచున్నది- గత ఆగస్టు మాసములో డాక్టరు సుశీలానయ్యర్ గారు గ్రామ దానములుగా కొనగబడిన గ్రామాల్లో కొన్నింటి సందర్శించిరి

భూదానోద్యమము మూలోద్దేశం ప్రజలను శాంతియుత భూశాంతి వైపు నడిపించుట అందులకై ప్రజలలో ప్రభుత్వముగా భావ ప్రచారము విరివిగా సాగవలసియున్నది గ్రామ గ్రామాన, ఇంటింట ఈ సందేశము అందించుటకు సామూహిక పాదయాత్ర ఉత్తమముగా ఉపకరించగలదు. అంతేగాక డిసెంబర్-ఫిబ్రవరి నెలలలో బద్వేలు రాజంపేట తాలూకాలలో సామూహిక పాదయాత్రలు నిర్వహించబడినవి ఈ రెండు యాత్రలు సూడా ఫలవంతమై కార్యకర్తలకు గ్రామీణులకు మధ్య సన్నిహిత సంబంధము బలపడినది ఈ రెండు పాదయాత్రలలో మొత్తము మూడు దినములు శిక్షణ పిమ్మట 10 గ్రామాలలో 53 మంది కార్యకర్తలు 13 దినములు 501 మైళ్ళు కాలినడక కన యాత్రజేసిరి వీరికి 1 5 మంది సహాయకులు తోడ్పడిరి- 878 గ్రామాలు తిరిగి 78 సమావేశములలో దాదాపు 50000 మందికి భూదాన సందేశాన్ని వినిపించిరి 8000 కరపత్రములు పంచిపెట్టిరి- ఈయాత్రలో 11 గ్రామ దానములు సేకరించబడినవి. 1192 52 ఎకరముల భూసేకరణ జరుపబడినది. 3 9-59 ఎకరములుభూపితరణ జరిగినది. 16గ్రామోదయ సమితులు నిర్మాణము చేసిరి.

గ్రామోదయ సమితులు

గ్రామరాజ్యానికి, గ్రామోదయానికి స్వయంసహాయం స్వయంసమృద్ధి పోషితవిధికలు- బయటనుండి సహాయము స్వీకరించవచ్చు మార్గదర్శకత్వము లభిస్తుంది- కాని ఏగ్రామ ప్రజలు ఆ గ్రామ పురోభివృద్ధికి తొలుత కృషి ప్రారంభించాలి- అవసరాల కనుగుణమైన ఉత్పత్తులను వృద్ధిచేసుకొని, గ్రామాన్ని స్వయం సమృద్ధం చేయవలయును- గ్రామీణులలోగల సహకారభావనను సమైక్యతను ప్రత్యక్ష కార్యరంగములో వినియోగించుటకు వారిని సమీకరించి కృషిచేయుటకు, గ్రామదాన మొసగబడిన గ్రామములలో గ్రామోదయ సమితులు ఏర్పరుచబడినవి- గ్రామోదయ జీవనములో విశ్వాసము కలిగి అందులకై కృషి సల్పుటకు క్షేత్రములలో ప్రాతినిధ్య మివ్వబడినది ఆయా గ్రామాల అభివృద్ధికి వారు పాటుబడుదురు ఇంతవరకు 22 గ్రామోదయసమితులు,ఒకతాలూకా గ్రామోదయ సమితి ఏర్పాటు చేయబడినవి.

జిల్లాలో గ్రామదానముల సంఖ్య ఎక్కువగ నున్నది- అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి జిల్లా స్థాయిలో సాగింపవలసిన సవనిర్మాణకృషివిస్తృతముగ కలదు- జిల్లామొత్తానికి ఒక జిల్లా సర్వోదయ మండలిని ఏర్పాటు చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి

జోగిపేట పట్టణ అభివృద్ధి

జోగిపేట, జూన్ 14

జోగిపేటలో 1700 గృహ సంఖ్య 10000 జనాభాగలదు. తాలూకా కార్యాలయములు మొత్తం జోగిపేటలోగలవు- టౌను కమిటీలో రు. 40000 డబ్బు నిలువ యున్నను 4 సంవత్సరములనుండి లైటు, నల్ల, డైనేజి గురించి తీర్మానములు గావించి ప్రభుత్వమునకు పదే పదే వ్రాసుకున్నను ఫలితము సున్న.

ఎస్. ఇ ఎస్ డెవలపుమెంటు, పంచవర్ష ప్రణాళిక ద్వితీయ పంచవర్ష ప్రణాళికా, గృహ పరిశ్రమల శాఖ, మొదలయిన పనులు ఏవియు చేయబడలేదు

వికారాబాదు, టౌను కమిటీలో డబ్బు నిల్వలేక అప్పుయున్నను తారు రోడ్లు లైట్లు మొదలయినవి చేయబడినవి.

నంగారెడ్డి టౌను కమేటీలో డబ్బు లేకున్నను లైట్లు వేయబడినవి-

దెగులూరు టౌను కమిటీ మెదక్ టౌను కమిటీలలో డబ్బులేకున్నను నల్ల, లైట్ల వ్యవస్థ జరిగినది నరుసాపూరు తా॥ లో ఎస్- ఇ ఎస్ ఏర్పాట్లు జరిగినవి-

1956వ సం. పు హైద్రాబాదు అంటువ్యాధుల చట్టం క్రింద ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి

1956వ సం. పు రాష్ట్ర పునర్నిర్మాణ చట్టంలోని 3వ సెక్షనులో నిర్వచించబడిన బదిలీ చేయబడిన ప్రాంతమంతటా అంటువ్యాధిగా ప్రభుత్వం పరికటించింది

వాణిజ్యవ్యాపారములు

గుబ్బా బుచ్చయ్యగారి

కమీషన్ కమీషన్ ఏజంట్

టెలిఫోన్ నం 4041

(కల్దారు రేట్లు)

హైదరాబాద్, 14 6-56

120 శేర్ల బస్తా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	52-0 0 56-0 0
సాంబర్లు కొ॥	57-0 0 60 0 0
సాంబర్లు కొ॥	66-0 0 70 0-0
నూకలు	38 0-0 43 0-0
వరంగల్ సాం॥కొ॥	70 0 0 71 0 0
కందులు పెద్దవి	46-11 0
కందులు చిన్నవి	43 8 0 45 0 0
మినుములు	66 0 0
పెసలు	3 0-0
బెల్లం	36 0 0 43 0 0
తెల్లజొన్నలు	44 0 0 53 0-0
పచ్చజొన్నలు	41 0 0 42 8 0
మిరపకాయలు	100 0 0 16 0-0
పసుపు	41 0 0 48 8 0
పెసళ్ళు	47-12 0 -8 8-0
ఉల్లిగడ్డ కొత్తది	17 0 0 21 0 0
చింతపండుకొత్తది	31-0 0 40 0 0
తెల్లనువ్వులు	100 0 0 120 0 0
బోధన్ శక్కర (నం॥ 15)	106 0 0
పెద్దకందిపప్పు	62 0 0
చిన్నకందిపప్పు	57 0 0 60 0 0
శనగపప్పు	51 0 0 60 0 0
పెసరపప్పు	63 0 0 66 0 0
మినుపప్పు	90 0 0 94 0 0
లంకపిండి	50 0 0 52 0 0
పులుపలు	26 2 0 26 8 0
12 శేర్ల మణుము	
అల్లం	1 0 0 1 8 0
యెల్లిగడ్డ	5 0 0 6 8 0
వల్లుగూనె	16 14 0 17 0 0
ఆలుగడ్డ	3 12-0 4-4-0
40 శేర్ల మణుము	
నెయ్యి	120-0 0 135 0 0

ఈ ప్రకారం యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన ధరలు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును

పాఠశాల చట్టం క్రింద జుల్మానాలు

హైద్రాబాద్, జూన్ 14

1951 సం. పు హైదరాబాదు పాఠశాలలు, ఎస్టాబ్లిష్‌మెంట్లు చట్టము క్రింద గల నిబంధనలు, అతిక్రమించినందుకై యీ క్రింది వరంగల్లు వర్తకులకు, వరంగలు మున్సిపల్ మేజిస్ట్రేటు కోర్టులో జుల్మానాలు వేయబడినవి.

శ్రీ హరినారాయణ్, కమీషన్, కొట్టు యజమాని రూ. 20 శ్రీ కవలు లింగమూర్తి, బట్టలకొట్టు రూ. 20 శ్రీ వజినేపల్లి నర్సయ్య, వి. నారాయణ, జనరల్ మర్చంట్ రూ. 20 శ్రీ టి లింగమూర్తి తండ్రి నారాయణ, బట్టల కొట్టు రూ 30 శ్రీ కానర్ల చంద్రమౌళి, కిరాణా వర్తకుడు రూ 20-

సంతోషప్రదమైన

10 వ వారము

ఎ. వి. యమ్. వారి

మిస్ మేరీ

తా॥ మీనాపురి, శేఖర్, జమున.

ప్రభాత్- హైద్రాబాద్

మరియు 2 వ వారము

మోహని - తిరంబాత్.

నిజామాబాద్, కరీంనగర్, కర్నాటక్ ఫిల్మ్స్ రిలీజ్

Trupix

మదీనదర్‌బార్ అగర్‌బత్తి

రిజిస్టర్

అన్నిరకముల బత్తీలకంటే శ్రేష్ఠమైనది

పాత్రికా పుష్కర పారితోషిక సాంస్కృతిక సాంఘిక ప్రదర్శనము, విజయవాడ.

ప్రారంభము: తే. 15-6-57 సాయంత్రము 6 గంటలకు

గౌరవనీయులగు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి

ప్రారంభోత్సవము చేయుటకు ఆహ్వానింపబడిరి

ప్రత్యేకతలు!

చెలిచిబన్, వినోదములు, యితర విచిత్రములు

కొద్ది స్టాల్సు మాత్రమే గలవు. మీ స్టాల్సు యీ రోజే ఖాయ పర్చుకొనండి

ఆర్గనైజర్లు

రాజగోపాల్ ప్రసాద్ & కంపెనీ

17/86, సన్యాసి రాజురోడ్డు, విజయవాడ- 2

ఫోన్- 524. గ్రామ్స్ SAIMINES

Pub. Arts.

క్రిందటి 56 సం॥ నుంచి ప్రఖ్యాతిచెంది 1918 ఇన్‌ఫ్లుయెంజా ఎపిడెమిక్ రోజులలో వేలమంది ప్రజలచే ఉపయోగించబడినది

వాడండి

కార్నిక్ ఎగ్ మిక్స్చర్

ఇన్‌ఫ్లుయెంజా జ్వరము కొరకు మీ కెమిస్టుల నుండి నేడే ఒక సీసా కొనండి

తయారు చేయువారు

కార్నిక్ బ్రదర్స్ బాంబె - 1.

3 వ సంయుక్త వారము

పొన్నలూరి బ్రదర్స్ వారి

'భాగ్యరేఖ'

తారాగణం: జమున, యన్ టి రామారావు, జానకి, రేలంగి, రమణారెడ్డి సూర్యకాంతం

జగత్ టాకీస్ సైదాబాద్,

14 వ మహత్తర వారము

గురుదత్ వారి 'ప్యాస'

తా॥ వహీదా, గురుదత్, జానీవాకర్, రెహమాన్.

దర్శకత్వం: గురుదత్. సంగీతం: యస్. డి బర్మన్.

ఒకే పర్యాయము.

జమ్‌ఖుద్ హైద్రాబాదు. అజంతా సికింద్రాబాదు.

మరియు లక్ష్మీ, నాంపల్లి.

(Trupix) యూ॥ ఎ॥ సర్టిఫికేటుదత్

చేనేత వస్త్రాల వాడి దేశాభివృద్ధికి తోడ్పడండి

వస్త్ర ప్రదర్శనశాల ప్రారంభోత్సవ సందర్భంలో విజ్ఞప్తి

గూడూరు, జూన్ 14

పాఠాల తాలూకా (గూడూరు) గ్రామంలో తేది 5-6-57 నుండి 8-6-57 వరకు ప్రభుత్వ పక్షమున వ్యవసాయము మరియు కుటీర పరిశ్రమల అభివృద్ధి గూర్చి నెలకొల్పబడిన ప్రదర్శన శాలలతోపాటు చేనేత వస్త్ర ప్రదర్శనశాల తెరువబడినది.

తేది 5-6-57 ఉదయం గం॥ 8-30 లకు సహకార శాఖాలాపనచే శ్రీ అనిల్ డే, కలెక్టర్ వరంగల్ గారిచే సహకార పతాకం యెగురవేయబడినది

తేది 5-6 1957 గం॥ 9 లకు వస్త్ర ప్రదర్శనశాల ప్రారంభోత్సవము శ్రీ అనిల్ డే- కలెక్టర్ వరంగల్ గారిచే, చేయబడినది

శ్రీ కలెక్టర్ గారు నేత పరిశ్రమ గూర్చి మాట్లాడుచు ప్రదర్శనశాలలో వుంచబడిన వస్త్రములచూచి తమ సంతోషాన్ని వెలిబుచ్చినారు- ఆ తర్వాత శ్రీమతి కనక రత్నమ్మ ఎం ఎల్ ఎ గారు శ్రీ మదన్ గార్ నాయిం సహకారశాఖ వరంగల్ గారు శ్రీ ఎలమ్మారెడ్డి పాఠాల్ తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులవారు చేనేత వస్త్రములగూర్చి మాట్లాడిరి తేది 5-6-57 సాయంకాలం గం॥ 8 లకు శ్రీ ఎ లక్ష్మారెడ్డి పాఠాల్ తాలూకా ప్రెసిడెంటుగారి అధ్యక్షతన సభ జరుపబడినది శ్రీ లక్ష్మారెడ్డిగారు ఉపన్యసిస్తూ చేనేత సహకార సంఘాల వలె అన్ని వర్గాలవారు, సంఘాల వెలకొల్పుకొని పురోభివృద్ధి చెందవలెనని తెల్పుచు, నేడు చేనేత వస్త్ర ఉత్పత్తిలో పెరిగిన నాణ్యతను వివరించుచు ప్రజలెల్లరు చేనేత వస్త్రములను వాడి దేశ అభ్యుదయమునకు తోడ్పడగలరని తెల్పిరి

శ్రీ ఎ జనార్దన్ రెడ్డి శ్రీ ఎ రామకృష్ణారెడ్డి, శ్రీ ఎస్ వీరమల్లు చేనేత సంఘ అధ్యక్షులు శ్రీ కె జనార్దన్, చేనేత సంఘ కార్యదర్శి శ్రీ డి నర్సయ్య చేనేత సంఘ అకౌంటెంటు గారలు, శ్రీ కె కట్టయ్య చేనేత సంఘ ఉపాధ్యక్షులు మరియు వరంగల్ ఉన్ని పారిశ్రామిక సంఘం కార్యకర్త అయిన కట్టయ్యగారు చేనేత సంఘ ముఖ్య కార్యకర్తలు చేసిన పరిశ్రమ గూర్చి ఉపన్యసించినారు- సంఘ కార్యదర్శి గారి అభివందనములతో సభ ముగించబడినది

తేది 5-6-57 సాయంకాలం గం॥ 9 లకు జి లక్ష్మీనర్సయ్యగారి బుర్రకథ దళం వారిచే- చేనేత బుర్రకథ చెప్పబడినది

గోసంపద సంరక్షణ

ఆవులతో వ్యవసాయం చేయరాదని విజ్ఞప్తి

కల్వకుర్తి, జూన్ 14

మహబూబ్ నగరం జిల్లా యాదవ మహా జనసంఘ అధ్యక్షులు వావిళ్ల నరసింహులు గారు ఇలా ప్రకటిస్తున్నారు -

పేదవారు మాత్రమే కాక ధనవంతులు సహితం పెయ్యల (ఆవుల)తో వ్యవసాయం చేస్తూ ఉన్నారు సాధారణంగా వ్యవసాయానికి కోడెలనే వాడాలి కాని పెయ్యల వాడరాదను విషయం గమనింపబడుటలేదు ఇందువల్ల గో సంతతి క్షీణిస్తున్నది ఆవులు అభివృద్ధి చెందక మరణిస్తున్నవి కావున ఈ పరిస్థితిని చక్కబరచుటకయి ప్రభుత్వం మున్సిపాలిటీల గ్రామ పంచాయతీలు ఆవులను అర్కలకు కట్టగూడదని నిషేధించాలి అప్పుడే వీనికి తగిన రక్షణ చేకూరుతుంది కావున ఈ విషయాన్ని అంతా గమనించాలని కోరుతున్నాను

భద్రాచలంవద్ద గోదావరిపై బ్రిడ్జి నిర్మాణం

నేటివరకు ఆరుస్థలాల సర్వే పూర్తి

భద్రాచలం, జూన్ 14

భద్రాచలం వద్ద గోదావరి నదిపై [illegible] నిర్మించడానికి ఆరుస్థలాల పరిశీలన [illegible] 15 వ తేదివరకు పూర్తి కావలసి వైలేస్ అండ్ బ్రిడ్జెస్ డివిజన్ ఇంజనీర్ దామోదరం [illegible] తెలిపారు హైవేస్ [illegible] చీఫ్ ఇంజనీర్ దుర్రాని [illegible] తర్వాత ఈ స్థలాల పరిశీలించి వారు ఒక స్థలాన్ని బ్రిడ్జి నిర్మాణానికి సెలెక్టుచేసారు భద్రాచలం తాలూకా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోటగిరి కొండలరావు గారు భద్రాచలం పట్టణ రు 8 లక్షల వ్యయంతో వరద నీరు నిలవడానికి ఆనకట్టగూడా కట్టాలని ఈ బ్రిడ్జివారికు ఈ ఆనకట్ట ఉపయోగపడగలదని తెలుపుచున్నారు

Edited Printed & Published by N Narottam Reddy
M A For the Golkonda Patrika Ltd at the Golkonda
Press Hyderabad

భారత శాస్త్రజ్ఞుల పర్యటన

తమకు ప్రయోజనాన్ని చేకూర్చినదని వివరణ

శాస్ఫ్రాన్సిస్కో, జూన్ 14

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రతిపాదించిన శాంతియుత కార్యాలకు అణుశక్తి సదుపాయాలను పరిశీలించడానికి గాను పర్యటిస్తున్న 47 మంది శాస్త్రజ్ఞులు (వీరిలో ఇద్దరు భారతీయులుకూడా వున్నారు) తమ పర్యటన సందర్భంలో లాస్ ఏంజలిస్‌ను దర్శించారు

ఈ బృందంలో వెరువు లక్ష్మణ రావు, నాయణస్ శ్రీనివాస్ అనే వారిద్దరూ భారతీయ శాస్త్రజ్ఞులు వారు, తమ సాటి 45 శాస్త్రజ్ఞులు షికాగోకు సమీపాన వున్న ఆర్గాన్ జాతీయ పరిశోధనాలయంలోని అంతర్జాతీయ అణుశాస్త్ర ఇంజనీరింగ్ విద్యాలయాన్నుంచి పట్టభద్రులైన మూడవ జట్టువారు ఇలా వీరు పట్టభద్రులు కావడం గతవారంలో జరిగింది

శాస్ఫ్రాన్సిస్కో అభాత ప్రాంతాన మూడు రోజులపాటు వారు ఆగినప్పుడు జరిగిన ముఖ్యవిశేషాలు, కేలిఫోర్నియా విశ్వకళా పరిషత్తునూ రేడియేషన్ పరిశోధనాలయాలను న్యూక్లియర్ రియాక్టర్లను అభివృద్ధి చేయడానికిగాను 1 కోటి 40 లక్షల డాలర్ల వ్యయంతో జనరల్ ఎలెక్ట్రికు సంస్థవారు నిర్మించిన నూతన సదుపాయాన్ని తిలకించడం పట్టభద్రులైన అనంతరం అమెరికాలో వారు జరుపుతున్న పర్యటనలో ఈ రాక అంతర్భాగం

ఈ కార్యక్రమం చాలా విలువైనదిగా తనకు కనుపించిందని లక్ష్మణ రావు అన్నారు ఇండియాకు వచ్చిన అనంతరం రేడియో ఫిజిక్స్ కెమిస్ట్రీలో ఆయన పరిశోధన జరపాలనుకుంటున్నారు కేలిఫోర్నియా విశ్వకళా పరిషత్తులో డాక్టర్ సీబోర్గుతో మాట్లాడే అవకాశం కలిగినందుకు ఆయన కృతజ్ఞతను వెల్లడించారు "అల్ టూ మైక్రోగ్రేలెన్స్ పట్ల చాలా స్వల్పమైన ద్రవ్యరాశిని తూచడానికి ఉపయోగించే సాధనంను గురించి డాక్టర్ బి బి కన్నింగ్ హామ్‌తో చర్చించగలిగాను కూడాను. ప్లూటోనియంను లోహ రూపంలో తయారు చేసిన మొట్టమొదటి వ్యక్తి ఆయన, గత సంవత్సరాన్ని ప్రయోజనకరం చేయడానికి ఇటువంటి అనుభవాలే చాలు" అని అన్నారు

సాంకేతిక విద్య

అనుభవ శిక్షణ

కొత్తఢిల్లి, జూన్ 14

1957 వ సంవత్సరంలో దేశంలోని సాంకేతిక విద్యాసంస్థలలోనుంచి ఉత్తీర్ణులైన విద్యార్థులకు, పారిశ్రామిక సంస్థలలోను, ప్రభుత్వ యాజమాన్యాన నిర్వహించబడుతున్న సాంకేతిక సంస్థలలోను అనుభవ శిక్షణను గరపడానికి ఇండియా ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖవారు తగు ఏర్పాట్లు చేశారు దేశం మొత్తంమీద యీ ప్రణాళిక క్రింద 900 మంది పట్టభద్రులకు, 400 మంది డిప్లొమా వారులకు ఒకటి రెండేండ్లపాటు అనుభవ శిక్షణ గరుపుతారు యీ సందర్భములో పట్టభద్రులకు నెలకు 150 రూపాయలు డిప్లొమావారులకు నెలకు 100 రు లవంతున స్టైఫండ్ యిస్తారు దేశంలోని యింజనీరింగు సాంకేతిక కళాశాలలనుండి ఉత్తీర్ణులైన వారందరూ యిందుకు అర్హులు యీ ప్రణాళిక ప్రచారం అనుభవ శిక్షణ పొందదలచిన విద్యార్థులందరు తాము చదివిన పాఠశాలల అధిపతుల ద్వారా మద్రాసు, బొంబాయి, కాన్పూరు కలకత్తా నగరాలలోవున్న విద్యామంత్రిత్వశాఖ ప్రాంతీయ కార్యాలయాల వారికి నిర్ణీతమైన ఫారముపై వ్రాసి దరఖాస్తులు పంపుకోవాలి.

విశాఖ పట్టణంలో ప్లూవ్యాధి

విశాఖ పట్టణం, జూన్ 14

ఇక్కడి కింగ్ జార్జి ఆస్పత్రిలో ఇన్ఫ్లుయెంజా వ్యాధిగ్రస్తులసంఖ్య 167కు చెరినది, హార్బర్ ఆస్పత్రిలో 234 మంది ఈవ్యాధి పీడితులు చేర్పబడినారు.

ఇండూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ

కొత్తఢిల్లి, జూన్ 14

1957 మే నెలలో హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ 86యంత్ర పరికరాలను ఉత్పత్తి చేసింది ఇంత ఎక్కువగా ఇంతకు పూర్వమెప్పుడూ ఉత్పత్తి కాలేదు 1957 జనవరిలో యీ ఫ్యాక్టరీ మొత్తం 25 లేతు యంత్రాలను ఉత్పత్తిచేసి, రికార్డు స్థాపించింది

ఉద్యోగ వార్తలు

హైద్రాబాద్, జూన్ 14

కార్మికశాఖ:- శ్రీ కె నరసింహరాజు, హైద్రాబాదులో ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇనస్పెక్టరుగా 1957 జూన్ 7వ తేదిన ఛార్జీపుచ్చుకున్నారు

శ్రీ సి వి కామత్, హైదరాబాదులో బాయిలర్ల చీఫ్ ఇనస్పెక్టరుగా 7-6-57న ఛార్జీ పుచ్చుకున్నారు ఈ కార్యాలయం కర్నూలు నుంచి హైదరాబాదుకు తరలించబడింది పోలీసు శాఖ - డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎఫ్ బి పటేల్ సెలవు నుంచి వచ్చిన తరువాత సికింద్రాబాదు, రైల్వే పోలీసు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగా శ్రీ సయ్యద్ మొయినుద్దీన్ స్థానంలో పనిచేస్తారు

శ్రీ సయ్యద్ మొయినుద్దీన్ ప్రస్తుత ఉద్యోగ బాధ్యతలనుంచి విడుదల అయిన తరువాత జగిత్యాలలో డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగా శ్రీ ఇ నారాయణస్వామి నాయుడు స్థానంలో పనిచేస్తారు

శ్రీ ఇ నారాయణస్వామి నాయుడు బెల్లంపల్లిలో డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగా శ్రీ వి పెద్దిరెడ్డి స్థానంలో పనిచేస్తారు.

శ్రీ వి పెద్దిరెడ్డి హైద్రాబాదు నగర పోలీసు శివ డివిజను అసిస్టెంటు కమీషనరుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ మీర్ లియాకత్ అలీఖాన్ స్థానంలో పనిచేస్తారు

భద్రాచలంలో అఫిషియేటింగ్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగా పనిచేస్తున్న శ్రీ ఇ వి సుబ్బారావుకి 10-6-1957 నుంచి 30-6-57 వరకు 21 రోజుల సెలవు మంజూరు చేయబడింది సెలవు అనంతరం భద్రాచలం సబ్ డివిజనులో ఆయన తిరిగి పనిచేస్తారు శ్రీ సుబ్బారావు సెలవు మీదవుండే కాలంలో ఆయన ఉద్యోగ బాధ్యతలను తూర్పుగోదావరి జిలా పోలీసు సూపరింటెండెంటు అదనంగా నిర్వహిస్తారు

సికింద్రాబాదు రైల్వే పోలీసు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ సయ్యద్ మొహియొద్దీన్‌కి ఆయన ఉద్యోగ బాధ్యతలనుంచి విడుదల అయ్యే తేదీలగాయతు ఒకనెల సెలవు మంజూరు చేయబడింది జగిత్యాల సబ్ డివిజనులో ఆయనను నియమిస్తూ చేయబడిన ఉత్తర్వులు రద్దుపరచబడినవి

పబ్లిక్ వర్క్సుశాఖ - అకౌంటెంట్ జనరల్ కార్యాలయంలో శాశ్వత ఎస్ ఎ ఎస్. అకౌంటుగా వుంటూ రహదార్ల చీఫ్ ఇంజనీరు కార్యాలయపు అకౌంట్స్ బ్రాంచ్‌లో సూపరింటెండెంటుగా డిప్యూటేషను మీద పనిచేస్తున్న శ్రీ ఎం డి ముజాహెద్దుద్దీన్ అకౌంట్ ఆఫీసరుగా తాత్కాలికంగా ఆయన ఛార్జీ పుచ్చుకున్న తేదీమంచి శ్రీ సి హెచ్ వెంకట్రావు స్థానంలో నియమించబడినారు శ్రీ వెంకట్రావు సెలవు మీద వెళ్ళినారు

ఆరోగ్యశాఖ - శ్రీ టి రామచంద్రరావు సెలవు నుంచి వచ్చిన తరువాత 5-6-57 నుంచి ఆరోగ్యశాఖలో సహాయ కార్యదర్శిగా శ్రీ కె పి నాయుడు స్థానంలో నియమించబడినారు శ్రీ నాయుడు సూపరింటెండెంటుగా రివర్టు చేయబడినారు

వ్యవసాయశాఖ - శ్రీ ఖారముద్దీన్ ఖాన్ సెలవు నుంచి తిరిగి వచ్చిన తరువాత 27-5-57 నుంచి రాజమండ్రిలో ప్రభుత్వ ఎంటమాలజిస్టుగా తిరిగి నియమించబడినారు

విజయవాడలో జిల్లా వ్యవసాయ శాఖాధికారిగా వున్న శ్రీ సి ప్రభాకర శాస్త్రికి తాత్కాలికంగా మంజూరు చేయబడిన ప్రివిలేజ్ సెలవు రద్దుపరచబడింది

శ్రీ ఇ వి పార్థసారథిని 1-6-57 నుంచి బాపట్లలోని వ్యవసాయ కళాశాలలో అగ్రికల్చరల్ ఎకనమిక్సు లెక్చరర్ తిరిగి నియమిస్తూ చేయబడిన ఉత్తర్వులు రద్దువరచ బడినవి

భట్నగర్ నిరశనదీక్ష విరమణ

హైద్రాబాద్ మేయర్ హామీపై

హైదరాబాద్, జూన్ 14

హైద్రాబాద్ మేయర్ బి కిషన్ లాల్ భోక్యంపై తొలగించబడిన ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షులు గిరిధరి ప్రసాద్ భట్నగర్ తమ 57 రోజుల నిరాహార దీక్షను విరమించారు ఈతని నిరశన దీక్షకు సానుభూతి పూర్వకంగా ప్రారంభించిన మరో ముగ్గురు మహిళా ఉపాధ్యాయులు గూడా తమ నిరాహార దీక్షను విరమించారు ప్రాంతీయ భాషా పరీక్షలందు ఉత్తీర్ణులు కాని 306 ప్రాథమిక ఉపాధ్యాయుల తిరిగి ఉద్యోగంలోకి తీసుకోనేందుకై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చుటకు ఈ తమ నిరాహార దీక్షను ప్రారంభించి ఉండెను తొలగింపబడిన ఉపాధ్యాయులకు తిరిగి వారి పూర్వ ఉద్యోగాలు కాని లేక ప్రత్యామ్నాయ ఉద్యోగాలుకాని చూపించేందుకు తాము ప్రభుత్వంతో సంప్రదించగలమని మేయర్ హామీ ఇచ్చారు

సీతారుమారిఎన్నికపై పిటిషన్

విచారణ ప్రారంభం

హైద్రాబాద్, జూన్ 14

నిజామాబాద్ జిల్లా బాన్స్వాడ నియోజక వర్గంనుండి రాష్ట్ర శాసన సభకు శ్రీమతి యల్లా ప్రగడ సీతారుమారి ఎన్నికను ప్రశ్నిస్తూ ఈనియోజకవర్గంనుండి అసెంబ్లీకి పోటీచేసిన శ్రీనివాసరావు అను స్వతంత్ర అభ్యర్థి పెట్టుకున్న ఎన్నికల పిటిషన్‌ను సికింద్రాబాద్ సెషన్స్‌జడ్జి పరోక్షంగా అహ్మద్ సిద్దీకి విచారణను ప్రారంభించారు ఈతని నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ ఆఫీసర్ నిరాకరించి ఉండెను

సహకారశాఖా మంత్రి పర్యటన

హైద్రాబాద్, జూన్ 14

సహకార శాఖా మాత్యులు శ్రీ మెహదీనవాజ్‌జంగ్ జూన్ 15 రా॥ 8-20 సికింద్రాబాదు నుండి జి టి లో బయలుదేరుతారు 16 ఉ॥4-00 విజయవాడచేరిక ఉయ్యూరుకు ప్రయాణం ఉయ్యూరు సహకార భూమి తనఖా బ్యాంకు రజతోత్సవాలప్రారంభించి తిరిగి విజయవాడకు రాక 18 తేదీ విజయవాడ కోవరేటివ్ ఇన్‌స్టిట్యూట్ సందర్శన రాత్రి 9-00 జి టి లో బయలుదేరి 19 ఉ॥ 5-30 కి సికింద్రాబాదు చేరిక

ప్లానింగ్ సెల్ స్థాపనకు నిర్ణయం

హైద్రాబాద్, జూన్ 14

బ్యూరో ఆఫ్ ఎకనమిక్సులను రాష్ట్ర ప్రభుత్వాలు పునర్ నిర్మాణం చేయాలంటూ భారతప్రభుత్వం సలహా ఇచ్చినది ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ఎకనమిక్సు బ్యూరోలో ప్లానింగ్ సెల్‌ను ఏర్పాటు చేయ నిర్ణయించినది

సఫాయి పనివారల సమ్మె

హైద్రాబాద్, జూన్ 14

చిత్తూరు జిల్లా పలమనూరు పంచాయతీ బోర్డు సఫాయి పనివారలు ప్రభుత్వం హెచ్చించిన రు 6 కరువు భత్యం తమకు లభించాలని గత మంగళవారంనుండి సమ్మెచేస్తున్నారు

బస్సు వేళల మార్పు

హైద్రాబాద్, జూన్ 19

రైళ్లవేళల్లో మార్పులు సంభవించిన కారణంగా హైద్రాబాద్-రాయచూర్ బస్సుకూడా హైద్రాబాదు నుండి ఉదయం 8-30 లకు బదులు 11 గంటలకు బయలుదేరుతుంది 18వ తేదీ నుండి మహబూబ్‌నగర్ వరకుకూడా వెళ్తుంది

గంగపుత్ర మహాసభ

హైద్రాబాద్, జూన్ 14

ఈనెల 19,20,21 తేదీలలో జరుగవలసిన పై మహాసభ ఇన్ఫ్లూయెంజా వ్యాధి కారణంగా ప్రస్తుతము వాయిదా వేయబడుచున్నది ఈ వ్యాధి తక్కువగానే సభ తేదీలు తిరిగి నిర్ణయముచేసి పత్రికాముఖమున ప్రకటింపబడగలవు

హిందీ ప్రారంభ పరీక్షలు

విజయవాడ, జూన్ 13

ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘ కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య గారిట్లు తెలియజేస్తున్నారు ఈ సంవత్సరం ఆగస్టు, 25 (ఇరువది అయిదవ తేదీ) ఆదివారం జరుగు హిందీ ప్రారంభిక పరీక్షలు ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలకు తమ తమ దరఖాస్తులను యీ నెల ఇరువది రెండవ తేదీలోపుగా ప్రాథమిక రు 1 50, మధ్యమ, రు 3 00 రాష్ట్రభాష రు. 4 00 ల చొప్పున శుల్కముతో సహా సంఘ కార్యాలయమునకు చేరునట్లు పంపవలయును

విలంబ శుల్కముతో ది 29-6-57 వరకు ప్రాథమిక, మధ్యమ పరీక్షలకు దరఖాస్తుకు నాలుగణాలు చొప్పుననూ, రాష్ట్రభాష పరీక్షకు ఎనిమిదణాలు చొప్పునను పంపవలయును ఆ తరువాత వచ్చు దరఖాస్తులు అంగీకరించబడవు

ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన హిందీ ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలలో ఉత్తీర్ణులైనవారి ప్రమాణ పత్రములు 'సర్టిఫికెట్లు" ఆయా కేంద్ర వ్యవస్థాపకుల వద్దకు పంపడమైనది పై పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు తమ ప్రమాణ పత్రములను తమ కేంద్ర వ్యవస్థాపకులనుండి పొందవలసినదిగా కోరుచున్నాము

ది 16-6-57 ఆదివారం సాయంకాలము హిందీ ప్రచారక విద్యాలయం, మాచవరములో వేసంగి హిందీ తరగతుల ముగింపు ఉత్సవము, ఫిబ్రవరి 1957లో జరిగిన, ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలయందుత్తీర్ణులైన వారికి పట్టప్రదానోత్సవము జరుగును డా॥ తోలేటి కనకరాజుగారు అధ్యక్షత వహించెదరు శ్రీమతి తోలేటి శేషమ్మగారు ప్రమాణపత్ర వితరణోత్సవము జరిపెదరు

ఆంధ్ర-హైద్రాబాద్ హిందీ సంఘముల ఏకీకరణ

హైద్రాబాద్, జూన్ 14

9-6-57 ఆదివారం సాయంత్రము 5 గం॥లకు హైద్రాబాదు హిందీ ప్రచార సంఘం కార్యాలయంలో శ్రీ స్వామీ రామానందతీర్థగారి అధ్యక్షతన ఆంధ్ర-హైద్రాబాదు హిందీ ప్రచార సంఘముల సంయుక్త కార్యవర్గ సమావేశం జరిగెను సమావేశానికి చాదాపు 35 మంది సభ్యులు హాజరైరి మే నెల 5 వ తేదిన ఉపసంఘం వారు తయారుచేసిన నియమావళి ఏకగ్రీవంగా ఆమోదించబడినది ముందు ఏర్పడనున్న సంస్థకు దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర ప్రదేశ్ శాఖ అని నామకరణం చేయడానికి బెజవాడలోనున్న ఆంధ్రరాష్ట్రహిందీ ప్రచార సంఘాన్ని హైదరాబాదుకు తరలించబడడానికి నిర్ణయించబడినది ప్రధాన కార్యస్థానం హైద్రాబాదులోనే ఉండగలదు ఈనియమావళిని రెండు సంఘముల సంయుక్త సర్వసభ్య సమావేశములో ప్రవేశపెట్టుటకు ఆసమావేశాన్ని జులై మూడవ వారంలో హైదరాబాదులోనే జరిపించుటకు నిర్ణయం జరిగినది

నన్నుకూడ తీసుకొని వెళ్ళండి!

నెహ్రూకు ఒకబాలిక అభ్యర్థన

కొత్తఢిల్లీ, జూన్ 14

"పండిత్‌జీ నన్నుగూడా మీ విమానంలో తీసుకొని వెళ్ళండి" అని ప్రధాని నెహ్రూ విమానాన్ని ఎక్కేముందుగా ఒక ఏడు సంవత్సరాల బాలిక కోరినది

నెహ్రూ ప్రేమపురస్సరంగా ఆబాలిక వెన్ను నిమురుతూ ఈ విమానంలో అంతా ప్రయాణంచేయడానికి వీలులేదని ప్రత్యేకమైనపని ఉన్నవారు లేక డ్యూటీపై ఉన్నవారు మాత్రమే వెళ్ళడానికి వీలుంటుందని అన్నారు తర్వాత ఆబాలిక ఒక ఎర్రగులాబీ పూవును బహుకరించినది

కాందిశీకులకు ఉపాధి కల్పన

కొత్తఢిల్లీ, జూన్ 14

భారత ప్రభుత్వం ఆమోదించిన పథకాలన్నీ పూర్తిగా అమలు జరిగినట్లయితే, పశ్చిమ బెంగాలు, త్రిపురా రాష్ట్రాలలో సుమారు తొమ్మిది వేల మంది కాందిశీకులకు పారిశ్రామిక రంగంలో ఉపాధి లభిస్తుంది తూర్పు పాకిస్తాను నుండి వచ్చే కాందిశీకులకు ఉద్యోగాలు కల్పించే నిమిత్తం 2 కోట్ల 41 లక్షల రూపాయల వ్యయంతో ఇప్పుడున్న పరిశ్రమలు విస్తృతం చేయబడడమే గాక కొత్త ఫ్యాక్టరీలు కూడా స్థాపించబడుతున్నాయి

అమెరికానుంచి గోధుమ దిగుమతి

మద్రాస్, జూన్ 14

11,000 టన్నుల గోధుమను తీసుకొని వాలుగు నౌకలు మద్రాసు, విశాఖపట్టణం రేవును చేరుకున్నవి మద్రాసులో దిగుమతి అయిన 8,000 టన్నుల గోధుమ కేంద్ర నిలవ డిపోలకు పంపబడుతుంది

3,000 టన్నుల గోధుమతో విశాఖపట్టణం రేవును చేరుకున్న ఎడిసమారినర్ అనే ఆవిరినౌక ఆరేవులో కొంత మొత్తాన్ని దిగుమతిచేసి మిగిలిన మొత్తంతో కలకత్తారేవుకు బయలు దేరింది విశాఖపట్టణంలో దిగుమతి అయిన గోధుమ కేంద్ర నిలవ డిపోలకు పంపబడుతుంది

పద్మశాలి హాస్టలు యీనెల 25 వ తేదీ నుండి తెరువ బడుతుంది చేరగోరు విద్యార్థులు శ్రీ జి నారాయణస్వామి కార్యదర్శి, పద్మశాలి హాస్టల్, రాజమొహల్లా, హైద్రాబాద్ చిరునామాకు ఆలోగా దరఖాస్తులు పంపుకోగలరు

బొగ్గుధరల పునర్నిర్ణయం

పశ్చిమ బెంగాలు బీహారు రాష్ట్రాల బొగ్గుగనులకు

న్యూఢిల్లీ, జూన్ 13

బొగ్గు ధరలను పునర్నిర్ణయించేందుకు నియమించబడిన ప్రత్యేక సంఘం పశ్చిమ బెంగాలు, బీహారులలోని బొగ్గుగనులను సందర్శించినది

కలకత్తాలో నిన్నా నేడు ఈసంఘమువారు బొగ్గుగనుల యజమానుల సంఘం ప్రతినిధులను కార్మికసంఘాల ప్రతినిధులనూ కలుసుకొంటున్నారు

ఆరుగురు సభ్యులుగల ఈసంఘం యీ ఏడాది మే 3 వ తేదిన నియమించబడినది ఇనుము, ఉక్కు, శాఖ కార్యదర్శి శ్రీ ఎస్ భూతలింగం ఐ సి యస్ ఈసంఘానికి అధ్యక్షులు ఈ సంఘంలో ఇతర సభ్యులువీరు

ఆర్థికమంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వి నారాయణన్, రైల్వే బోర్డు సభ్యుడు శ్రీ ఎస్ ఆర్ కాల్యాణరామన్, కార్మికమంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పి ఎం మీనన్ ఉక్కు, ఇంధనాలమంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్ ఆర్ కైవార్, భారత ప్రభుత్వ బొగ్గు వ్యవహారాల శాఖ కంట్రోలరు

నండూరి మృతిపట్ల సానుభూతి సభ

మానుకోట, జూన్ 13

ప్రజలు స్థానిక శ్రీకృష్ణాంధ్ర గ్రంథాలయములో ఇటీవల శ్రీ మారం రాజు సత్యనారాయణరావుగారి అధ్యక్షతన సమావేశమై నండూరి సుబ్బారావుగారి మృతిపట్ల సంతాపమును తెలియపరచిరి

శ్రీయుత టి సూర్యనారాయణ ఎన్ వి నరసింహారావు నండూరి వారి సాహితీప్రతిభను గూర్చి తెలిపిరి తదనంతరము శ్రీలలిత, శ్రీనర్సింహమూర్తి మరియు డేమ్సుగారలు మాట్లాడిరి తర్వాత ఈ దిగువ సంతాప తీర్మానము ఆమోదింపబడినది,

"ఆంధ్ర సాహితీరంగమున నూతన విప్లవశంఖారావము పూరించి ఎంకి నాయుడు బావలవంటి అపూర్వ అమరమైన పాత్రల సృష్టించి గ్రాంధిక వాదుల కొక జవాబుగా ప్రజా సామాన్యములో ప్రచారం పొంది, ఆంధ్ర సరస్వతికి ఎంకిపాటల పూలమాల సమర్పించిన శ్రీ నండూరి సుబ్బారావుగారి అస్తమయమునకు ఈ సభవారు ప్రగాఢమైన సంతాపము తెలుపుచు వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చుగాక యని ప్రార్థించుచున్నారు"

వ్యవసాయపు కాలేజి- బాపట్ల

ప్రకటన

వ్యవసాయపు కాలేజి, బాపట్ల, ఆంధ్రయూనివర్సిటీ యొక్క బి యస్ సి అగ్రికల్చరల్ కోర్సు ప్రథమ సంవత్సరముకొరకు 1957 సం॥ జులై 1 వ తేదీన తెరువబడును.

దరఖాస్తులు అందచేయుటకుగాను ఆఖరు తేది 1957 సం॥ జూన్ 22 వ తేదీకు పొడుగింపబడినది దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ రు 0 75 నయాపైసలు ప్రిన్సిపాల్, అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల, వారికి మనియార్డరుద్వారా పంపిన పొందగలరు పోస్టల్ స్టాంపులు అంగీకరింపబడవు

డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్

ఆంధ్రప్రదేశ్ - హైద్రాబాదు-[ద]

12 వ మహత్తర వారము.

ఇదివరకు మీ జీవితములో కనివిని ఎరుగని గొప్ప కథ గల చిత్రము

అంజలి పిక్చర్స్

సువర్ణ సుందరి

(తెలుగు)

తారాగణం అంజలి, నాగేశ్వరరావు, నాగయ్య, రేలంగి, గిరిజ, సూర్యకళ, గుమ్మడి

కమల్ హైద్రాబాదు — రాజేశ్వర్ సికింద్రాబాదు

రాజరాజేశ్వరి వరంగల్, ప్రభాత్ నిజామాబాద్, హనూమాన్ రాయ్‌చూర్, ప్రభాత్ ఖమ్మం

Trup x — ఫ్రియా రిలీజ్

నేడే చూడండి

శ్రీ ధనశాయ్ ఫిలిమ్స్ వారి

జీవన జ్యోతి

(తెలుగు)

- తారాగణం -
* జానకి,
* గిరిజ
* జగ్గయ్య,
* రేలంగి,
* గుమ్మడి,
* సి యస్. ఆర్,
* కుచలకుమారి,
* చదలవాడ

సంగీతం దక్షిణామూర్తి

దర్శకత్వం - రజనీకాంత్

రాయల్ హైద్రాబాదు, చిత్ర సికింద్రాబాదు, రహత్ హైద్రాబాదు, చౌదరి వరంగల్

రోజు 2 ఆటలు 7-0 మరియు 10-0 గం॥

కాంప్లిమెంటరీస్ నిలిపివేయబడినవి

Cima — నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

4 వ మహత్తర వారం

భరణి వారి నూతన చలన చిత్రం.

వరూధిని

(తెలుగు)

తా॥ భానుమతి, జగ్గయ్య, అక్కినేని నాగేశ్వరరావు, రమణారెడ్డి, రాగిణి, టి ఆర్ రామచంద్ర, ప్రమీల

సాగర్ హైద్రాబాదు — ప్యారమౌంటు సికింద్రాబాదు — మార్కండేయ వరంగల్,

నేడు 2 ఆటలు 7-0 మరియు 10-0 గంటలు

Cima — నవయుగ రిలీజ్